పబ్లిక్ వ్యూ
తెలుగు దిన పత్రిక PUBLIC VIEW TELUGU DAILY
(PRGI NO: APTEL / 2023 / 88653)

విలేకరులు కావలెను

తెలుగు పత్రికారంగంలో సంచలన వార్తలతో దూసుకెళ్తున్న పబ్లిక్ వ్యూ తెలుగు దినపత్రికకు అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రిపోర్టర్లు కావలెను.

మీ రెజ్యూమ్ కింద వాట్సాప్ నెంబర్ కు పంపండి
9701132982



(PRGI NO: APTEL / 2023 / 88653)


# పబ్లిక్ వ్యూ


తెలుగు దిన పత్రిక PUBLIC VIEW TELUGU DAILY

సంపుటి : 2 సంచిక : 86 పేజీలు :8 సంపాదకులు : చిరికి లోకేశ్వరరావు ప్రచురణ : అనకాపల్లి శనివారం 13 డిసెంబర్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :2 ISSUE :86 PAGES :8 EDITOR : CHIRIKI LOKESWARA RAO PUBLISHED FROM :ANAKAPALLI SAT 13 DECEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Kakinada,Eluru,Vijayawada,Guntur, Ongole, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## 2027 జనాభా లెక్కలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్...

### అదే సమయంలో కులగణన కూడా!



- 2027 జనాభా లెక్కల నిర్వహణకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ.11,718 కోట్ల బడ్జెట్‌తో రెండు దశల్లో చేపట్టనున్న ప్రక్రియ
- దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో గణన
- జనాభా గణనతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు నిర్ణయం
- ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేందుకు సెల్ఫ్-ఎన్యూమరేషన్ అవకాశం

వివరాలు 2లో..

## మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో విషాదం: లోయలో పడిన యాత్రికుల బస్సు..

# 8 మంది యాత్రికులు దుర్మరణం



- అల్లూరి జిల్లాలో యాత్రికుల బస్సు బోల్తా
- చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో లోయలో పడ్డ బస్సు
- భద్రాచలం నుంచి అన్నవరం వెళ్తుండగా ఘటన
- కొనసాగుతున్న సహాయక చర్యలు

- బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన ఏపీ ప్రభుత్వం
- అల్లూరి జిల్లా బస్సు ప్రమాద బాధితులకు పరిహారం ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం
- ప్రమాద స్థలాన్ని, బాధితులను పరామర్శించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- చింతూరు-మారేడుమల్లి ఘాట్ రోడ్డులో 9 మంది మృతి చెందిన ఘటన

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. యాత్రికులతో వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిత్తూరు జిల్లాకు చెందిన 35 మంది యాత్రికులు, ఇద్దరు డ్రైవర్లతో ఓ ప్రైవేటు బస్సు భద్రాచలంలో దర్శనం ముగించుకుని అన్నవరం బయలుదేరింది. చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులోని రాజుగారిమెట్ట వద్దకు రాగానే బస్సు అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం 37 మంది ఉన్నట్లు తెలుస్తోంది.సమాచారం అందుకున్న చింతూరు పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలిస్తున్నారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో యాత్రికుల బంధువుల స్వస్థలమైన చిత్తూరు జిల్లాలో విషాదఛాయలు అలుముకున్నాయి.





## మద్రాస్ హైకోర్టులో ఏదో తప్పు జరుగుతోంది

### సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

- విజయ్ పార్టీ కేసు.. మద్రాస్ హైకోర్టు పనితీరుపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- కేసుల విచారణ, లిస్టింగ్ విధానంపై వివరణ ఇవ్వాలని ఆదేశం
- హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదిగా చేర్చి నోటీసులు జారీ

మద్రాస్ హైకోర్టులో కేసుల లిస్టిం గ్, విచారణకు సంబంధించి అనుసరిస్తున్న నిబం ధనలపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. “అక్కడ ఏదో తప్పు జరుగుతోంది” అని వ్యాఖ్యాని స్తూ, దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని హైకోర్టును ఆదేశించింది. ఈ కేసులో మద్రాస్ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదిగా చేర్చి నోటీసులు జారీ చేసింది.నటుడు విజయ్ స్థాపించిన ‘తమిళగ వెట్రి కళగం’ (టీవీకే) పార్టీకి సంబంధించిన కరూర్ తొక్కిసలాట కేసు విచారణ సందర్భంగా జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టులోని రెండు వేర్వేరు బెంచ్‌లు పరస్పర విరుద్ధమైన తీర్పులు ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై సీబీఐ

వివరాలు 2లో..

# విశాఖ ఆర్థిక ప్రగతికి మాస్టర్ ప్లాన్...

## వైజాగ్ ఎకానమీ రీజియన్ పై సీఎం చంద్రబాబు సమీక్ష

- 2032 నాటికి 135 బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రోడ్లు, పోర్టులతో పాటు 49 కీలక ప్రాజెక్టులపై సమావేశంలో చర్చ
- సమావేశానికి మంత్రులు, 9 జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు హాజరు




పబ్లిక్ వ్యూ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. 2032 నాటికి ఈ ప్రాంతాన్ని 125 నుంచి 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇవాళ విశాఖలో వీఈఆర్ మాస్టర్ ప్లాన్‌పై మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో వీఈఆర్ పరిధిలోకి వచ్చే 9 జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో వీఈఆర్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి కీలక మౌలిక సదుపాయాలకు సంబంధించి మొత్తం 49 ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. వాణిజ్యం, పరిశ్రమలు, మున్సిపల్ పరిపాలన, పర్యాటకం, ఐటీ, వ్యవసాయం, విద్య, వైద్యారోగ్యం, నైపుణ్యాభివృద్ధి, విద్యుత్ వంటి ప్రతి రంగానికి వేర్వేరుగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సూచించారు.వీఈఆర్ పరిధిలో ప్రస్తుతం కొనసాగుతున్న, కొత్తగా చేపట్టాల్సిన రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణంపైనా ప్రత్యేకంగా చర్చించారు. మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు వేగవంతం అవుతాయని సీఎం అభిప్రాయపడ్డారు.



ఈ కీలక సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పి. నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, డోలా బాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర... 9 జిల్లాల కలెక్టర్లు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విశాఖ నగరాలతో కాదు... ప్రపంచంతో పోటీ పడుతోంది

- విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు శంకుస్థాపన
- సుమారు రూ.1,500 కోట్ల పెట్టుబడితో 25 వేల ఉద్యోగాల కల్పన లక్ష్యం
- విశాఖను ఏపీకి ఆర్థిక శక్తి కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న మంత్రి లోకేశ్
- ప్రపంచంతో పోటీ పడేలా విశాఖను అభివృద్ధి చేస్తామని హామీ



పబ్లిక్ వ్యూ డెస్క్:విశాఖపట్నం ఇప్పుడు దేశంలోని ఇతర నగరాలతో కాకుండా ప్రపంచంతో పోటీ పడుతోందని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు విశాఖను ఒక పవర్‌హౌస్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ విశాఖలో తన శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయడం చారిత్రక మైలురాయి అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం నాడు విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న తీరును, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు.

**విశాఖ ఐటీ రంగంలో చారిత్రక ఘట్టం**

ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ సుమారు రూ.1500 కోట్ల పెట్టుబడితో విశాఖలో తన కార్యకలాపాలు ప్రారంభించడం

వివరాలు 2లో..

## మరోసారి ఢిల్లీ పర్యటనకు చంద్రబాబు

- ఈ నెల 18, 19 తేదీల్లో ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాలపై చర్చించనున్న సీఎం
- కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో వరుస సమావేశాలు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఆయన హస్తినలో పర్యటించి, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో చర్చలు జరపనున్నారు.

వివరాలు 2లో..

## ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే



పబ్లిక్ వ్యూ డెస్క్:ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకమైన పలు ప్రాజెక్టుల నిర్మాణ పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పరిశీలించారు. శుక్రవారం ఆయన హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించి, పనుల పురోగతిని గగనతలం నుంచి వీక్షించారు. రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమైన ఈ ప్రాజెక్టులను వేగవంతం చేయాలనే లక్ష్యంతో ఈ పర్యటన సాగింది.విశాఖ ఎకనామిక్ రీజియన్ పరిధిలో నిర్మితమవుతున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, రాయ్‌పూర్-విశాఖ జాతీయ రహదారి, తీరప్రాంత రోడ్లు, పోర్టులు, ఐటీ కంపెనీల నిర్మాణాల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ నుంచే ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా కనెక్టివిటీ ప్రాజెక్టుల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఉత్తరాంధ్ర స్వరూపమే మారిపోతుందని, అభివృద్ధిలో కొత్త శకం ప్రారంభమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పనుల పురోగతిపై అధికారులతో చర్చించి, వారికి పలు సూచనలు చేసినట్లు సమాచారం.

- హెలికాప్టర్ ద్వారా నిర్మాణ పనుల పురోగతి పరిశీలన
- భోగాపురం ఎయిర్‌పోర్ట్, జాతీయ రహదారి పనులపై ఆరా
- విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టులపై అధికారులతో చర్చ

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ





**నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) డిసెంబర్ 12.** నక్కపల్లి హోమంత్రి అనిత క్యాంపు కార్యాలయం దగ్గర హోమంత్రి ఆదేశాలు తో నియోజకవర్గం లో 27 మందికి సుమారుగా 25 లక్షల రూపాయలును సీఎం రిలీఫ్ చెక్కులను లబ్ధిదారులకు నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ గారి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. అనారోగ్యానికి గురైన వాళ్లకు మరియు ఇన్సూరెన్స్ లేని వాళ్లకు కూడా హోమ్ మంత్రి కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇవ్వడం జరిగింది. నియోజకవర్గం టీడీపీ కన్వీనర్ వెంకటేష్ మాట్లాడుతూ హోం మంత్రి అనిత గారికి ఒకపక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు , నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు ,పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చంచల్పు పద్దు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు , పాయకరావుపేట నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు రమా కుమారి , టిడిపి సీనియర్ నాయకులు గోసల చిన్న తాతారావు , వై బోయిన రమణ, బొంది కాశీవిశ్వనాథం ,నక్కపల్లి మహిళా అధ్యక్షురాలు మున్నీసా బేగం , గోడిచర్ల %జూఖఎం% చైర్మన్ దార్ల కృష్ణ , అమలాపురం సర్పంచ్ పెదపూడి శంకర్రావు , యూనిట్ ఇంచార్జ్ ఏరిపిల్లి అప్పలరాజు , అప్పారావు, ప్రగడ బుజ్జి తదితర నాయకులు పాల్గొన్నారు.





# గ్రామీణ రోడ్ల అభివృద్ధికి భారీగా నిధులు.. హోమ్ మంత్రి అనిత

**నక్కపల్లి (పబ్లిక్ వ్యూ) డిసెంబర్ 12**
రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ రూ.2,123 కోట్ల నిధులను విడుదల చేసిన నేపథ్యంలో, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హోం మంత్రి వంగలపూడి అనిత సహా పలువురు సహచర మంత్రులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ క్రమంలో పాయకరావుపేట నియోజకవర్గానికి మాత్రమే రూ.18.16 కోట్లు కేటాయించడం పట్ల మంత్రి అనిత ప్రత్యేక కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని 13 గ్రామీణ రహదారులు అభివృద్ధి కానున్నాయి.

ఫేజ్-1 కింద విడుదలైన ఈ నిధులతో రాష్ట్రంలోని 26 జిల్లాలు, 157 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 4,000 కిలోమీటర్ల పరిధిలో 1,229 రహదారుల అభివృద్ధి చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ చర్యతో గ్రామీణ ప్రాంతాల కనెక్టివిటీ మెరుగై, రవాణా సౌకర్యాలు అమూల్యంగా మారనున్నాయి.



# ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం జేఏసీ ఏర్పాటు



**జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీలకు వినతి పత్రాలుఇచ్చేందుకు నిర్ణయం**

**రాజమహేంద్రవరం, (పబ్లిక్ వ్యూ) డిసెంబర్ 12.** ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు జరిపించాలని జర్నలిస్టు సంఘాలకు అతీతంగా జరుగుతున్న ఉద్యమం రోజురోజుకు పెరుగుతుంది. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు , న్యాయవాది మేడా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుమారు 40 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం పేరుతో నాయకులు గా వ్యవహరిస్తున్న వారి తీరును తీవ్రం గా ఎండగట్టారు. సంస్థల పరంగా కాకుండా వ్యక్తిగత ద్వేషాలతో, కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే వారి సభ్యత్వాలను తొలగించడం, కొత్త వారికి నిరాకరించడం వంటి చర్యలతో ప్రెస్ క్లబ్ నిర్వహణను వారి గుప్పెట్లో పెట్టుకున్నారని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. ఇక కేసులు కోసం మాట్లాడితే, రాజధాని నుండి రాజమండ్రి వరకు పత్రికలు నడిపే వారి వరకు ఉన్నాయని, సీఎంలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారుల పైన ఆర్థిక కుంభకోణాలు, లంచాలు కేసులు ఉన్నాయని పలువురు స్పష్టం చేశారు. క్లబ్బులో లేని వారికి, సభ్యత్వాలు ఉన్నాయని, విద్యావంతులకు 20 ,30 ఏళ్లపాటు అనుభవం ఉన్నవారికి, ఆర్ ఎన్ ఐ సర్టిఫికెట్లు వారికి మాత్రము సభ్యత్వాలు ఇవ్వడం లేదని వాపోయారు. గత ఆరేళ్లుగా ఎన్నికలు జరుపుకుండా, జమా లెక్కలు చెప్పకుండా, సభ్యుల సంక్షేమం పట్టించుకోకుండా ఇంకా కుట్రలు, కుతంత్రాలు చేస్తూ వారి అనుచరులతో భౌతిక దాడులకు దిగుతున్నారని సభ్యులు ఆరోపిస్తున్నారు. గత కలెక్టర్ హయాంలో ప్రెస్ క్లబ్ ఎన్నికలు, సభ్యత్వాలపై డి సి ఓ, డి పీ ఆర్ ఓ, ఆర్డిఓ లతో త్రీ మెయిన్ అధికారులతో కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీ పూర్వపరాలు పరిశీలించి ఎన్నికలు జరిపించే లోగా గత కలెక్టర్ బదిలీ కావడంతో సమస్య మళ్లి మొదలుకొచ్చింది. దాంతో ఉద్యమాన్ని తీవ్రం చేయడానికి మెజారిటీ సభ్యులు సమయత్తమవుతున్నారు.

**ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం జెఏసి ఏర్పాటు...**

ప్రెస్ క్లబ్ కు ఎన్నికలు జరిపించాలనే డిమాండ్ తో పలు యూనియన్లకు చెందిన జర్నలిస్టులతో జాయింట్ యాక్షన్ కమిటీ (జె ఎ సి)ఏర్పాటు అయింది. జేఏసీ కమిటీ ఆధ్వర్యంలోనే జిల్లా అధికారులను, ప్రజా ప్రతినిధులను, మంత్రులను, ప్రెస్ క్లబ్ కు చెందిన మాజీ నాయకులను కలిసి సమస్యను వివరించడానికి ,పరిష్కార మార్గం కనుగొనడానికి సిద్ధమవుతున్నారు. జేఏసీ గౌరవ సలహాదారుడి గా పి. రామ్మూర్తి, చైర్మన్ గా చేబోలు రాజు, కన్వీనర్ గా డి అబ్రహం లింకన్, కో కన్వీనర్ గా వి ,రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ లు గా ఎం.సోమరాజు, , ఆర్గనైజర్ గా జి.గిరీష్ కుమార్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఐ.దామోదర్ పి.వెంకటేశు, టి.పురుషోత్తమ రాజు, ఎస్.రాఘవేంద్ర, మహిళా మహిళా ప్రతినిధిగా డి .విశాలాక్షి, మీడియా కోఆర్డినేటర్లుగా రత్న కిషోర్ , ఎం రమేష్ లు వ్యవహరిస్తారు. కాగా జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో మెజారిటీ జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ ను, జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రాలు సమర్పించడానికి సిద్ధమ వుతున్నారు. అధికారుల స్పందన చూసి తదుపరి కార్యాచరణ ఉంటుందని జేఏసీ కమిటీ తెలిపింది

# ప్రతి రక్తదత ప్రాణదాతతో సమానం

* మునిసిపల్ కార్యాలయంలో ఘనం గా రక్తం దాన శిబిరం. పాల్గొన్నా మునిసిపల్ సిబ్బంది, విద్యార్థులు.




**తాడేపల్లిగూడెం, (పబ్లిక్ వ్యూ) డిసెంబర్ 12.** గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయం నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. మునిసిపల్ కమిషనర్ ఏసుబాబు, మునిసిపల్ అధికారులు, విద్యార్థులు కలిపి 50 పైగా రక్తదానం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు సిబ్బంది మరియు ఆదిత్య డిగ్రీ కాలేజ్ వాసవి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు రక్తదానం కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. రక్త దానం చేసిన వారికి జనవరి 26 జరిగే రిపబ్లిక్ కార్యక్రమంలో సర్టిఫికెట్ల అందజేస్తారు అని మునిసిపల్ కమిషనర్ తెలియజేసారు.

# కాలభైరవ స్వామి మహోత్సవాలలో డ్రోన్ కెమెరాలతో పోలీసుల నిఘా



**రాజమహేంద్రవరం, (పబ్లిక్ వ్యూ) డిసెంబర్ 12.** :తూర్పుగోదావరి జిల్లా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కాలభైరవ స్వామి జాతర మహోత్సవాల సందర్భంగా డ్రోన్ కెమెరాలతో పోలీసులు నిఘా నిర్వహించారు.

జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకున్న తూర్పుగోదావరి జిల్లా లో పోలీసులు జాతరలో మొదటిసారిగా ప్రయోగించారు. జిల్లా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కాలభైరవ స్వామి జాతర మహోత్సవాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు, ట్రాఫిక్ ఇబ్బందులు, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా డ్రోన్ కెమెరాలు ఎగురవేసి పరిస్థితులు సమీక్షించుకుని, పోలీసులు చర్యలు తీసుకున్నారు.

ఇదేవిధంగా జిల్లాలో జరిగే ప్రతి జాతర, ఉత్సవాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా కొనసాగుతుందని అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్

* ప్రజల్లో విశ్వాసం పెంచుతున్న కార్యక్రమం



**కాకినాడ (పబ్లిక్ వ్యూ) డిసెంబర్ 12.** ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌కు విస్తృత స్పందన లభిస్తోంది. 34వ వారపు ప్రజా దర్బార్‌కు ప్రజలు భారీగా హాజరై తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీలు సమర్పించారు. రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, తల్లికి వందనం, సీఎంఆర్‌ఎఫ్, చంద్రన్న బీమా, రేషన్ కార్డులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రజలు రాజ్యసభ సభ్యుల కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఇన్‌ఛార్జ్ మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ

“ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్‌ను నిరంతరం నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో రావడం సానా సతీష్ బాబు ప్రజల పట్ల చూపుతున్న కట్టుబాటు ప్రతిఫలితమే” అన్నారు. ఈ వారం మొత్తం 20 అర్జీలు స్వీకరించగా, అందులో 10 అర్జీలపై వెంటనే చర్యలు తీసుకొని సంబంధిత అధికారులను స్పందింపజేశామని మేకా లక్ష్మణమూర్తి తెలిపారు. మిగతా అర్జీలను కూడా సంబంధిత శాఖలకు పంపించామని చెప్పారు. రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా దర్బార్ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని అన్నారు. కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న అనపర్తి నియోజకవర్గం కాండ్రేగుల గ్రామానికి చెందిన యువకుడికి ఆపరేషన్ కోసం కావాల్సిన ఎన్‌ఓసీ జారీకి కార్యాలయ సిబ్బంది వెంటనే స్పందించడం ప్రజా దర్బార్ ప్రభావాన్ని తెలియజేస్తోంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు,న్యూటన్ ఆనంద్, జున్నూరు బాబ్జి,హరి,సిరియాల కొండబాబు, కామాడి దశరథ్, డీఆర్సీసీ సభ్యులు ముత్యాల అనిల్, ఐటిడిపి పాలిక సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలమూరులో కాలబైరవునికి ప్రత్యేక పూజలు.



**ఆలమూరు, పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12::**దక్షిణ భారతదేశంలోనే ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఆలమూరు శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి ఆలయంలో భట్టీశ్వర స్వామి సన్నిధిలో వేంచేసి ఉన్న కాలబైరవుడికి టిటిడి వార్షిక ఆహ్వాన పండితులు ఆలయ అర్చకులు కాళ్ళకూరి సూరిపండు ఆధ్వర్యంలో కాలబైరవాష్టమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులు కూర్మదాసు శంకర్రావు దంపతులు సమర్పించిన గారెలు నివేదన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళను సత్కరించిన కౌన్సిలర్లు, డైరెక్టర్లు




**మండపేట, పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12::**మండపేట మున్సిపాలిటీని గ్రేడ్-2 నుండి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ గా అప్ గ్రేడ్ చేయడానికి కృషి చేసి సాధించిన రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును గురువారం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మండపేట మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు కలిసి దుశ్శాలువా కప్పి, పూలమాలలు తో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రేడ్-2 గా ఉన్న మండపేట మున్సిపాలిటీ ని స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ గా అప్ గ్రేడ్ చేయించిన ఘనత ఎమ్మెల్యే వేగుళ్ళకే చెందుతుందని, ఆయనకు మండపేట పట్టణ ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మండపేట పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడానికి, నిధులు ఎక్కువ తీసుకురావడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం, గత ఎన్నికల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ ఇచ్చిన హామీ ప్రకారం మండపేట నియోజకవర్గాన్ని రాజమండ్రి కేంద్రంగా గల తూర్పు గోదావరి జిల్లాలో విలీనం కొరకు ముఖ్యమంత్రిని ఒప్పించినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఎమ్మెల్యే వేగుళ్ళను ప్రజలంతా అభినందిస్తున్నారని, ప్రజల ముఖ్య అవసరాలను తీరుస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రజలలో చిరస్మరణీయంగా ఉంటారని ఆనందం వ్యక్తం చేశారు.

## సత్తిబాబు గౌడ్ కు బిసి నాయకులు ఘన సత్కారం



**ఆలమూరు,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12::**మండలంలోని జొన్నాడకు చెందిన అయినవిల్లి సత్తిబాబు గౌడ్ ను మండల బీసీ సంఘం నేతల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విశేష సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న నేపథ్యంలో సత్తిబాబుకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా అధిష్టానం నియమించిందన్నారు. అలాగే సత్తిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఉపాధ్యక్షుడు కేతా రాంబాబు, టిడిపి మండల ఉపాధ్యక్షుడు కాలా జయరాజు, టిడిపి మండల బిసి సెల్ అధ్యక్షుడు చెల్లబోయిన శ్రీనివాస్, మామిడిశెట్టి రమణారావు, కాలా ప్రసాద్, దంగేటి బాపనయ్య, అనుసూరి గోవిందరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శిగా బుజ్జి.



**ఆలమూరు .,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గ ఆలమూరు మండలం పెద్దపళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెక్కంటి వెంకటరాయుడు (బుజ్జి)ని రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరక నియామక ఉత్తర్వులు వచ్చాయి. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని నెక్కంటి వెల్లడించారు. తనకు పదవి రావడానికి కారణమైన అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వెంకటరాయుడుకు రాష్ట్ర పదవి రావడంపై మండల వైకాపా అధ్యక్షుడు తమ్మన శ్రీనివాసు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, యనమదల నాగేశ్వర రావు, తోరాటి రాంబాబు, పలువురు వైకాపా నాయకులు అభినందనలు తెలిపారు.

# సామాన్యుల సమస్యలు తీర్చేందుకే ప్రజాదర్బార్.

**స్వయంగా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే బండారు.**

**ఆలమూరు, పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12::**ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సామాన్యులకు సైతం సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన అధికార యంత్రాంగంతో కలిసి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి విశేష స్పందన ఆయనకు లభించింది. మండల పరిధి 18 గ్రామాల నుంచి వివిధ సమస్యలపై లబ్ధిదారులు తరలివచ్చి 149 వినతులు అందజేశారు. పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించారు. అయితే కొన్నింటిని జిల్లాస్థాయి అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో ముఖ్యంగా చెముడులంక ప్రధాన కాలువపై నిర్మించిన వంతెన వద్ద జాతీయరహదారికి అధికారికంగా డివైడర్ ఏర్పాటు చేయాలని, బడుగువానిలంక గ్రామం వెళ్లేందుకు ఎన్హెచ్ నుంచి రోడ్డు నిర్మించాలని ఆయా గ్రామాలకు చెందిన రైతులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి వినతి పత్రం అందజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి ఏర్పాట అయ్యేలా కృషి చేస్తానన్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ల వ్యవహార శైలిపై ఫిర్యాదులపై స్పందించిన ఆయన సంబంధిత డాక్టరుతో ప్రజలకు ఏ ఇబ్బంది తలెత్తకుండా సేవలు అందించాలని మరలా



రోగుల నుంచి ఏదైనా ఫిర్యాదు వస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. నవాబుపేట పంట పొలాల ముంపునకు కారణం అవుతున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. రెవెన్యూ తో సహా ప్రజల నుంచి అందిన సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలని, సమస్యలు పరిష్కారం కాకుంటే అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి ప్రత్యూష,ఎంపీడీవో ఏ.రాజు, తాహసిల్దార్ ప్రకాష్ బాబు, డిసి అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి, ఏఎంసీ చైర్మన్ కొత్తపల్లి వెంకటలక్ష్మి, నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, సర్పంచ్ సంగీత సుభాష్, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు వంటిపల్లి సతీష్ కుమార్, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఫిర్యాదు దారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యల పరిష్కారం కై సమ్మెకుసిద్ధం

* ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ హెచ్చరిక

**విశాఖ పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈరోజు అప్పుల కోసం జరుగుతున్న టోకెన్ సమ్మె లో భాగంగా విశాఖ నగరంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఇవాళ సెంటర్లన్నీ కూడా బందు చేసి ఏఐటియుసి ,ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటలక్ష్మిఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటలక్ష్మి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా అంగన్వాడిలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని గ్రాట్యుటి అమలు చేయాలని ఎం వెంకట లక్ష్మి డిమాండ్ చేశారు

రాష్ట్రంలో పేదగర్భిణీలు, డిమాండ్ చేశారుబాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు హెల్పర్లు మినీవర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదనీ రాష్ట్రంలో మిగిలిన 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని సంక్షేమ పథకాలు అమలు చేసి సెంటర్ నిర్వహణకు ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిశంబర్ లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించారాని సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని మినిట్స్ ఇచ్చారనీ అయినా నేటి వరకు వేతనాలు పెంచలేదన్నారు.

రాష్ట్రంలో ఇటీవల 4687 మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీఓ ఇచ్చినందుకు అభినందనలునీ ఇంకా 1810 మినీ సెంటర్లలో క్వాలిఫికేషన్ లేదని మెయిన్ సెంటర్లుగా మార్చలేదనీ




కొంత మంది మినీ వర్కర్లకు 10 వ తరగతి పాస్ అయిన మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయలేదన్నారు.

గ్రాట్యూటీ జీఓ నెం.3 ను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గైడ్ లైన్స్ రూపొందించలేదనీ సంక్షేమ పథకాలు అమలుకావడంలేదు హెల్పర్ల ప్రమోషన్లో రాజకీయ జోక్య%శీ% వలన అర్హులకు ప్రమోషన్లు రావడంలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.

సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచేయనందువల్ల ఫేస్ యాప్, ఆన్లైన్ వర్క్ చేయటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం ఇస్తున్న స్నాక్స్ను ఆపివేశారనీ గుర్తు చేశారు.

అన్ని యాప్ లు కలిపి ఒక యాప్ గా మార్చి వేతనంతో కూడిన మెడికల్ లీవ్ లు ఇవ్వాలనీ పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలి లబ్ధిదారులకు ఆయిల్,కందిపప్పు క్వాంటిటి మెసూ చార్జీలు పెంచి ఉచితంగా గ్యాస్ సరఫరా ప్రీ స్కూల్ బలోపేతం చేయాలన్నారు.

ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి 5 సంవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలన్నా ఏఐటియుసి. జిల్లాఅధ్యక్షులు కార్యదర్శిలు. పి శ్యామల. ఎం వెంకట లక్ష్మి,ఎ నూకరత్నం. పి.సీత. విజయ.సుబ్బలక్ష్మి.రాధ. మంజుల ఐఎఫ్టియు నాయకులు. లక్ష్మీ. గీత. రామలక్ష్మి. పాల్గొన్నారు.

# నాటు సారాయి కేంద్రాలపై ఎక్సైజ్ సిబ్బంది పంజా

* ఒడిస్సా-ఆంధ్ర సరిహద్దు గ్రామాల్లో నాటు సారాయి కేంద్రాలపై సంయుక్త దాడులు నిర్వహించిన ఎక్సైజ్ సిబ్బంది.



**గుమ్మలక్ష్మీపురం,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:.**ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు గ్రామాలలో నాటు సారాయీ తయారీ కేంద్రాలపై శుక్రవారం నాడు ఒడిస్సా-ఆంధ్ర ఎక్సైజ్ పోలీసులు సంయుక్త దాడులు నిర్వహించారు.నవోదయం 2.0 కార్యక్రమం అమలు లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ బి.శ్రీనాథుడు ఆదేశములు మేరకు పార్వతీపురం మన్యం జిల్లా ఏఈఎస్,ఏ సంతోష్ ఆధ్వర్యంలో ఒడిస్సా ఆంధ్ర ఎక్సైజ్ సిబ్బందితో సంయుక్తి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కురుపాం ప్రోహిబిషన్%ఎ%ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసరావు మీడియాకు ఇచ్చిన సమాచారం మేరకు.సందుబడి,తంబలవై,రేగులపాడు,సరిహద్దు గ్రామాల్లో ఒడిస్సా ఎక్సైజ్ శాఖతో కలిసి సంయుక్తి దాడులు నిర్వహించామని నాటు సారాయి తయారీ కోసం సిద్ధంగా ఉంచిన 89 లీటర్ల పులిసిన బెల్లం ఊట మరియు రవాణాకు సిద్ధంగా ఉంచిన 70 లీటర్ల నాటు సారాయిను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.నాటు సారాయి పై సరిహద్దులో నిరంతరం నిఘా పెడుతున్నామని ప్రజలు మాతో మమేకమై సారా కేంద్రాలను నిర్మూలించేటందుకు మాకు సహకరించాలని,ఈ క్రమంలో నాటు సారా తయారీ-రవాణా చేసే వారిపై నిఘా ఉంచి తమకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి పేర్లు ఎవరికి తెలియనివ్వకుండా గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ వివివి.శేఖర్ బాబు, సరిహద్దు మొబైల్ పార్టీ ఇన్స్పెక్టర్ వెంకటరాజు,రాజాం,చీపురుపల్లి,పాలకొండ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది.మరియు విజయనగరం ఎన్ఫోర్స్ మెంట్ ఎస్ఐ రాజేశ్వరి,ఎస్సై,జె రాజశేఖర్.పాల్గొన్నారు.

# పాడేరు ర్యాలీని విజయవంతం చేయాలని గూడెం కొత్త వీధి ఎంపీపీ బోయిన కుమారి పిలుపు



**గూడెం కొత్త వీధి, పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12::**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పాడేరు జిల్లా కేంద్రంలో ఈ నెల 15న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న భారీ ర్యాలీని విజయవంతం చేయాలని జీకే వీధి ఎంపీపీ బోయిన పిలుపునిచ్చారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా పూర్తైన నేపథ్యంలో ఈ ర్యాలీ జరగనుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని మండల వైస్ ఎంపీపీలు, వైఎస్ఆర్సీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ రాష్ట్ర-జిల్లా-నియోజకవర్గ-వర్గాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కోరారు.మెడికల్ రంగాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా దెబ్బతీసిందని విమర్శించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సూది-దారాలే లేని స్థితి, అత్యవసర పరిస్థితుల్లో 104, 108 అంబులెన్సులు రోడ్లపై కనిపించకుండా పోవడంఈ పరిస్థితులు కూటమి పాలనలో ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్రమంగా కూలిపోతున్న సంకేతాలని అన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విపరీతమైన ప్రజా మద్దతు, ప్రజలు వైఎస్ఆర్సీపీ పోరాటానికి ఇచ్చిన అండదండల స్పష్టమైన నిదర్శనమని గూడెం కొత్త వీధి బోయిన కుమారి పేర్కొన్నారు. 175 నియోజకవర్గాల్లో కోటి మందికి పైగా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని తెలిపారు.సేకరించిన సంతకాల ప్రతులను డిజిటలైజ్ చేసి ఈ నెల 18న వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నేతృత్వంలో గవర్నర్కు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఈ కోట్ల సంతకాలు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బలమైన ప్రజా మెమొరాండం అని, అలాంటి ప్రజాభిప్రాయాన్ని గౌరవించకుండా నియంతలా వ్యవహరిస్తే కూటమి ప్రభుత్వ పతనం ఖాయమని ఆమె హెచ్చరించారు.ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే ఇదే ఈ ప్రభుత్వానికి "రాజకీయ మరణశాసనం" అవుతుందని కుమారి తీవ్రంగా వ్యాఖ్యానించారు. గత రెండు నెలలుగా యువత, ఉద్యోగులు, మేధావులు, నిపుణులు సహా అన్ని వర్గాల ప్రజలు ఈ ఉద్యమంలో స్వచ్ఛందంగా పాల్గొంటుండటం ప్రజా ఆగ్రహాన్ని స్పష్టంగా చూపుతున్నదని తెలిపారు.ప్రజల ప్రయోజనాల పరిరక్షణ కోసం వైఎస్ఆర్సీపీ నిరంతరం పోరాడుతుందని, వ్యవసాయం, విద్య, వైద్యం, వ్యాపారంప్రతి రంగంలో సమస్యలు వచ్చినప్పుడు ప్రజల పక్షాన నిలబడేది వైఎస్ఆర్సీపీనేనని పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకునేందుకు తీసుకున్న పోరాటానికి వచ్చిన విపరీతమైన మద్దతు, చంద్రబాబు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తున్నారని ఆమె స్పష్టం చేశారు.

## జనసేన విస్తృత సమావేశంలో ప్రముఖ నాయకులను కలిసిన గబులంగి గణేష్



**గూడెం కొత్త వీధి,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:**ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా జనసేన పార్టీ కార్యకర్తలు మరియు వీరమహిళల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో పాడేరు నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళల మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య, ఎలమంచిలి శాసనసభ్యుడు సుందరపు విజయ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరా కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీకే వీధి మండల జనసేన పార్టీ నాయకుడు గబులంగి గణేష్ పై పేర్కొన్న ప్రముఖ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శక్తిని బలోపేతం చేయడం, గ్రామ%-%మండల స్థాయిలో జనసేన కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.పార్టీ నాయకుల సందర్శనతో స్థానిక జనసేన కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

# కాకినాడలో 18 ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు

* త్వరలో ప్రజా వినియోగంలోకి : ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ

**కాకినాడ, పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12::**కాకినాడ నగర ట్రాఫిక్ నియంత్రణను మెరుగుపరచేందుకు నగరంలోని 18 ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థలు ఏర్పాటు చేస్తున్నామని, వీటిని త్వరలోనే ప్రారంభించనున్నట్టు ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ వెల్లడించారు.శుక్రవారం కమిషనర్ ,డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్టీజీఎస్ అమలు, ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహం, ఆటోల నియంత్రణ, శునకాల నిర్వహణపై సుప్రీం కోర్టు ఆదేశాల అమలు, అన్నకాంటీన్ సేవల మెరుగుదల వంటి అంశాలపై సమీక్ష జరిగింది.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, ఆర్టీజీఎస్‌లో లోపాలు లేకుండా చర్యలు తీసుకున్నామని, ట్రాఫిక్ సిగ్నల్ ప్రతిష్ఠాపన బాధ్యతలను రెండు ఏజెన్సీలకు అప్పగించామని తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయిలో సిగ్నల్స్‌ను ప్రారంభిస్తామని చెప్పారు.అలాగే నగరంలో పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంపొందించే దిశగా యుఎల్బిలు చర్యలు తీసుకుంటు న్నాయని అన్నారు.సుప్రీం కోర్టు సూచనల మేరకు శునకాల కోసం ప్రత్యేక షెల్టర్ల ఏర్పాటుకు కూడా నగరపాలక సంస్థ సన్నద్ధమవుతోందని వెల్లడించారు.పేదల సంక్షేమానికి ఉపయోగపడే అన్నకాంటీన్ల సేవలను మెరుగుపరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన



మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక సలహా కమిటీ ఏర్పాటు జరుగుతోందని కమిషనర్ తెలిపారు.ఈ సమావేశంలో ఎస్.ఇ. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా.పృథ్వీచరణ్,ఇ.ఇ.కనక రావు,సూపరింటెండెంట్ రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన




**జగ్గంపేట, పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12::** జగ్గంపేటలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం మానసిక ఆరోగ్యం దాని ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా క్లీనికల్ సైకాలజిస్టు జి.సాయిరాం, సోషల్ వర్కర్ వీరావతి, పీహెచ్సీ ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు హాజరయ్యారు. ఈసందర్భంగా 9, 10వతరగతి, ఇంటర్ విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ఆవశ్యకత, దాని అవసరం, నిత్యజీవితంలో ఎంత వరకు అనే అంశాలపై వివరించారు. ఆత్మహత్యల ఆలోచనలు ఎలా అధిగమించాలో ఆత్మ సైర్యం నింపుకోవడం, చదువు ఎలా గుర్తు పెట్టుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జివి లలితకుమారి, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

# అనకాపల్లి నుండి తిరుమలకు గోవింద మాలతో పాదయాత్ర



**జగ్గంపేట,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:** అనకాపల్లి నుండి తిరుపతి పాదయాత్రగా పదిమంది గోవింద మాలదారులు ఈనెల 7వ తేదీ ఆదివారం బయలుదేరారు. ఈ పాదయాత్ర 11తేదీ రాత్రి కాకినాడ జిల్లా జగ్గంపేటకు చేరుకుంది. ఆ పాదయాత్ర బృందానికి జగ్గంపేట మోహన్ కృష్ణ రెసిడెన్సిలో భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ఉండడానికి బస, భోజన వసతి ఏర్పాట్లు చేశారు. శు క్రవారం ఉదయం తిరిగి పాదయాత్రగా ముందుకు బయలుదేరిన గోవిందులకు నాగేంద్ర చౌదరి ఏర్పాటుచేసిన పండ్లు, దుప్పట్లును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా అందించి, వారిని పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారితో కలసి గోవింద నామస్మరణతో కొంత దూరం పాదయాత్ర వేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుబిగించాలన్నారు. సుమారు 800 కిలో మీటర్లు తిరుపతి కాలినడకన బయలు దేరిన వీరి పాదయాత్ర ఆ గోవిందుని దయతో సఫలీకృతం కావాలన్నారు. గోవిందుల అభ్యర్థన మేరకు స్వామి వారి దర్శనానికి తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ప్రతిరోజు నాగేంద్ర చౌదరి అనేక దేవస్థానాలకు పాదయాత్రగా వెళుతున్న భక్తులకు ఆశ్రయము ఇచ్చి భోజన కల్పిస్తున్నారని హిందూ ధర్మ పరిరక్షణ కోసం, గో రక్షణ కోసం ఆయన చేస్తున్న కృషిని ఎమ్మెల్యే అభినందించారు.

# కాకినాడలో హత్య కేసు 48 గంటల్లో ఛేధనం



* ముద్దాయి అత్తిలి రంగ అరెస్ట్

**కాకినాడపబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:**కాకినాడ ఎస్సార్కె సెంటర్‌లో ఈ నెల 9న జరిగిన హత్య కేసులో ముద్దాయి అత్తిలి రంగ (42) ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు 3వ పట్టణ సీఐ కె.వి.ఎస్. సత్య నారాయణ వెల్లడించారు.చెప్పులు కుట్టుకునే కీర్తి సత్యనారాయణ (45) పై, మద్యం సేవించి వచ్చిన అత్తిలి రంగ అక్కడే ఉన్న పదునైన చాకుతో ఎడమ ఛాతిపై పొడిచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బాధితుడిని జిజిహెచ్‌కు తీసుకెళ్లగా అక్కడే మరణించినట్లు వైద్యులు నిర్ధారించడంతో హత్య కేసు నమోదు చేశారు.సమాచారం అందిన వెంటనే జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, కాకినాడ సబ్ డివిజన్ ఎఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్ ఘటన స్థలాన్ని సందర్శించి, దర్యాప్తును వేగవంతం చేయాలని సూచనలు చేశారు. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, ఎఎస్పీ పర్యవేక్షణలో పోలీసులు ముద్దాయిని పట్టుకున్నారు. ముద్దాయి తన నేరాన్ని అంగీకరించినట్లు సీఐ తెలిపారు. ఘటనకు ముందు రోజు మృతుడితో తలెత్తిన గొడవను మనసులో పెట్టుకుని, ఉద్దేశ పూర్వకంగా హత్య చేసినట్లు వెల్లడించారు. ముద్దాయి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన చాకు, ధరించిన బట్టలు స్వాధీనపర్చుకున్నారు.హత్య కేసును వేగంగా ఛేదించిన 3వ పట్టణ ఇన్స్పెక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ, ఎస్సై ఎం. సాగరబాబు, హెచ్సీ సతీష్, పిసి జి. శ్రీనివాస్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# మాజీ ఎంపీ భరత్ భూకబ్జాపై ప్రభుత్వం విచారణ జరపాలి

* చందా సత్రం మాజీ చైర్మన్ రామశర్మ డిమాండ్

**రాజమహేంద్రవరం, పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12::**నిజాయితీపరుడనని, నగర నగర అభివృద్ధికి తానే ఆధ్యుడు నని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తన కార్యాలయం ఉన్న సర్వే నెంబరు 612 స్థలాన్ని భూకబ్జా చేశారని చందా సత్రం మాజీ చైర్మన్ రామశర్మ ఆరోపించారు. స్థానిక స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, భరత్ కు 2014 నుంచి 2024 వరకు ఆ స్థలం పెరుగుతూ రావడం వెనుక ఏం జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ సర్వే నెంబర్ లోని స్థలాన్ని కబ్జా చేశారని, పైగా ఈ స్థలాన్ని అనుకూని ఉన్న జెమిని గ్రౌండ్ ను కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, యజమానులపై ఒత్తిడి పెంచుతున్నారని విమర్శించారు. మార్గాన్ని ఎస్టేట్లో ఎగ్జిబిషన్ల నిర్వహించే కుంచె సత్య అనే వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందాడని, అతనికి భరత్ మూడున్నర లక్షల బాకీ పడ్డాడని ఆ సంగతిని తన డైరీలో రాసుకున్నాడని తెలిపారు. చనిపోయిన తర్వాత అతని భార్య భరత్ వద్దకు కాళ్లు అరిగేలా తిరిగిన బాకీ



చెల్లించకపోగా, మహిళ అనే కనీస మానవత్వం ప్రదర్శించ లేదని విమర్శించారు. మీడియా ముందు ఆమెతో ఫోన్లో మాట్లాడగా ఆమె బాధ వినిపించింది. అమాయక ప్రజలను మోసం చేస్తున్న మాజీ ఎంపీ భరత్ ను వైసిపి పార్టీ అధిష్టానం పార్టీ నుండి బహిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మద్యం సిండికేట్ ని కాపాడుతున్న నగర ప్రజాప్రతినిధి పై తెలుగుదేశం అధిష్టానం చర్యలు తీసుకోవాలి



* నగరంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపులు ఏర్పాటు
* మీడియాలో తెలుగుదేశం నాయకుడు బర్ల బాబురావు ఆరోపణలు

**రాజమహేంద్రవరం,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12::**నగరంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా , గుడికి, బడికి వంద మీటర్ల లోపల మద్యం షాపులు ఏర్పాటు చేశారని తెలుగుదేశం నాయకుడు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బర్ల బాబురావు ఆరోపించారు. నగరంలో 39 షాపులు ఉన్నాయని ఇవన్నీ సిండికేట్ గా మారాయని,
సిండికేట్ కు నగర శాసనసభ్యులు అండగా నిలుస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న మజ్జి రాంబాబు అనే వ్యక్తి కి లాలా చెరువులో శ్రీనివాస వైన్స్ అనే మద్యం షాప్ ఉందని మద్యం వ్యాపారులతో నగర శాసనసభ్యుడికి, మీడియాకు, ఎక్సైజ్ పోలీసులకు, ముడుపులు ఇవ్వాలని మాట్లాడిన ఆడియోలు ఉన్నాయని తెలిపారు. మాజీ కార్పొరేటర్
కిలపర్తి శ్రీనివాస్ కూడా పై విధంగా ముడుపుల కోసం మద్యం వ్యాపారులను సిండికేట్ కావాలని ఒత్తిడి చేశారని డిమాండ్ చేశారని వీరిద్దరి ఆడియో సాక్షాలు తన వద్ద ఉన్నాయన్నారు. కిలపర్తి బ్రాందీ షాపులో తెల్లవారుజామునుండే బెల్ట్ షాపు నడుపుతున్నారని ఆరోపించారు. నగరంలో 39 షాపులో సగం షాపులు బెల్ట్ షాపులు గా నడుస్తున్నాయిన్నారు. నగరంలో ఏకేసి కాలేజీ ఎదురుగా, లాలాచెరువు బస్టాండ్ దగ్గర జాతీయ రహదారికి 500 మీటర్ల లోపల, దేవాలయాల వద్ద మద్యం షాపులు ఉన్నాయన్నారు. జాతీయ రహదారిపై షాపుల జీవో ఇతర రాష్ట్రానికి సంబంధించిన జీవో అని ,ఆంధ్రప్రదేశ్ కుసంబంధం లేదన్నారు. ఈ ఆడియోలు ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో నకిలీల పై ఫోరెన్సిక్ ల్యాబ్ లో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మద్యం సిండికేటుకు అండగా నిలిచిన నగర శాసన సభ్యుణ్ణి , ఆ ఇద్దరు అనుచరులపై పార్టీ అధిష్టానం క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తన కుమారుడు నడిపే మద్యం షాపుపై నిరాదార ఆరోపణలతో, ఎక్సైజ్ పోలీసులు సహకారంతో నకిలీ కేసు పెట్టించారని, తాను హైకోర్టులో సవాల్ చేయగా ఆ కేసును హైకోర్టు కొట్టి వేసిందన్నారు. ఈ సమావేశంలో బీసీ నాయకుడు పితాని కుటుంబరావు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మహెూన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్.

* అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతులనెహ్రూ.

**కిర్లంపూడి, పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12::** ప్రపంచం గర్వించదగ్గ మహెూన్నత వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అటువంటి మహనీయుని విగ్రహాన్ని ఆవిష్కరించడం నా అదృష్టమని జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు.శుక్రవారం జగపతినగరం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో సర్పంచ్ గుడాల శ్రీ లతారాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ అంబేద్కర్ ఈ దేశానికి సమానత్వం, స్వతంత్రత, న్యాయం అనే విలువలను బలపరిచిన మహానుభావుడు. అలాంటి మహెూన్నతుడి విగ్రహం పంచాయతీ ప్రాంగాణంలో శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి,ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, సొసైటీ చైర్మన్ లు తోట గాంధీ,కుర్ల చినబాబు,సర్పంచ్ గుడాల శ్రీలతా రాంబాబు, ఉప సర్పంచ్ గౌతు జగన్నాధరావు, మండల టిడిపి అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు,నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు, తూము కుమార్, కాళ్ళ వెంకటేష్,ఎంపిటిసి సాదే కుమారి, ఎంపీడీవో బావిశెట్టి హరికృష్ణ, కిర్లంపూడి ఎస్ఐ,జి సతీష్, తహసీల్దార్ జె చిరంజీవి, కార్యదర్శి ఎన్ టి ఆర్ రమేష్ బాబు, దళిత నాయకులు కట్టు సూరిబాబు, కట్టు నాని, సలాది నేరియ్య, సాదే



డేవిడ్ రాజు పలువురి కూటమి నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# రామచంద్రపురంలో ప్రభుత్వ కార్యాలయాల కొనసాగింపుపై డిమాండ్

* సమావేశం విజయవంతం



**రామచంద్రపురం,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:**రామచంద్రపురం లో ఉన్న ఆర్‌డీవో కార్యాలయం, డీఎస్పీ ఆఫీస్, నీటిపారుదల కార్యాలయం తదితర ముఖ్య ప్రభుత్వ శాఖలను ఇతరచోటుకు తరలించే అవకాశాల నేపథ్యంలో,ఈ కార్యాలయాలను రామచంద్రపురంలోనే యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పురపాలక సంఘ భవనం ఎదుట నిర్వహించిన సమావేశం విజయవంతంగా ముగిసింది. రామచంద్ర పురం నియోజకవర్గ ప్రజల అవసరాలు, పరిపాలనా సౌకర్యాలు, పూర్వపు తాలూకా కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతానికి ఉన్న కొనసాగింపు ప్రాధాన్యతను పౌర ప్రతినిధులు వివరించారు. గత 12 సంవత్సరాలుగా ఆర్‌డీవో కార్యాలయం అందిస్తున్న సేవలు, భూవివాదాలు – రెవెన్యూ సమస్యల పరిష్కారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే, ఈ కార్యాలయాలను తరలించడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించనుందని నేతలు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో రామచంద్రపురం వైఎస్‌ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాలరావు, సిపిఐఎంఎల్ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు వెంటపల్లి భీమశంకరం, బీజేపీ స్వచ్ఛ భారత్ జిల్లా కన్వీనర్ సలాది సతీష్ నాయుడు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ జాన్ విక్టర్ నంద, డాక్టర్ స్టాలిన్, ఇండిపెండెంట్ అభ్యర్థి ఎర్రంశెట్టి రామరాజు, సీనియర్ అడ్వకేట్ మల్లి హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజా ప్రతినిధులు రామచంద్రపురంలో ఉన్న ఈ కీలక కార్యాలయాలను తరలించకుండా యథాతథంగా కొనసాగించాలని బలంగా డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాక్ అసెంబ్లీ నిర్వహణ.

* యువత రాజకీయాల్లో నాయకులుగా ఎదగాలి : ప్రిన్సిపాల్ డా. డి . సునీత.




**ఏలేశ్వరం, పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12::** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాక్ అసెంబ్లీ ఘనంగా శుక్రవారం నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీని పోలిటికల్ సైన్స్, ఎకనమిక్స్ , హిస్టీరి విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్య క్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డా. డి . సునీత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదివే విద్యార్థులకు అన్ని రంగాలలో అవగాహన ఏర్పరచుకోవాలని, రాజకీయంగా చైతన్యవంతులు కావాలని ఉద్దేశ్యంతో మాక్ అసెంబ్లి వంటి చైతన్య కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, దీని వల్ల విద్యార్దులలో విషయ జ్ఞానం పెరుగుతుందని అన్నారు. కొంతమంది విద్యార్దులు వివిద శాఖల మంత్రులుగా మరి కొందరు ప్రతి పక్ష నాయకులుగా , సభ్యులుగా, మిగతా విద్యార్దులు ఎంఎల్ఏ లు గా ఉంటూ ప్రశ్నోత్తరాల సమయంలో అనేక ప్రజా సమస్యలు సభలో లేవనేత్తారు. నిజమైన సభలా నిర్వహించడం లో అధ్యాపకుల కృషి స్పష్టంగా దర్శనమిచ్చింది . స్పీకర్ వారిని చాలా హుందాగా సముదాహిస్తూ సభను నిర్వహించడం విద్యార్థుల్లో అసెంబ్లీ పట్ల అవగాహన తెలియజేసింది. స్పీకర్ స్థానంలో జగదీశ్వరి , ముఖ్య మంత్రి స్థానంలో అభిషేక్, ప్రతి పక్ష నేతగా పరిమళ ఆకట్టుకున్నారు. మొత్తం కార్యక్రమం డా. శివ ప్రసాద్, వీర భద్ర రావు , మేరీ రోజలీనా పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు కె. సురేశ్ వి. రామారావు , మదీనా, శ్రీ లక్ష్మి, పుష్పా. డా. బంగార్రాజు, సతీశ్, , రాజేష్. సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి ,కమల, కళావతి , కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పెనుమళ్ల జడ్‌పీ హైస్కూల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

* సర్పంచ్ పోతుల భవాని దంపతులను సత్కరించిన ఉపాధ్యాయులు




**కాజులూరు, పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:**కాజులూరు మండల పరిధిలోని పెనుమల్ల జడ్‌పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను స్థానిక గ్రామ సర్పంచ్ పోతుల భవాని,భీమరాజు శుక్రవారం ఉదయం ఉపాధ్యా యులు మరియు కూటమి నాయకుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం సర్పంచ్ పోతుల భవాని దంపతులను ఘనంగా సత్కరించింది. పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం వలన వారు మరింత ఉత్సాహంతో చదువులో రాణించే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనం వీరబ్రహ్మం,హైస్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులు త్వరగా పునరుద్ధించాలి.

**రీజనల్ ఇంజనీరింగ్ చీఫ్ ప్రభాకర్**



**తాడేపల్లిగూడెం,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:**.తాడేపల్లిగూడెంలో మున్సిపల్ పరిధిలో ఉన్న పంపు హౌస్ కు రాజమండ్రి రీజనల్ ఇంజనీరింగ్ చీఫ్ ప్రభాకర్ సందర్శించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పరిశీలించి పనులు పునరుద్ధించమని ఆదేశించారు, వాటర్ టెస్టింగ్ చేసి పిహెచ్ విలువ పరిశీలించడం జరిగింది. వచ్చే వేసవి కాలంలో నీటి సమస్య లేకుండా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ శ్రీ ఏసుబాబు, మున్సిపల్ ఇంజినీర్ వెంకట రమణ, అందరూ డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, పంపు హౌస్ సిబ్బంది హాజరు అయ్యారు.

## డైమండ్స్ లయన్స్ రీడింగ్ యాక్షన్ కార్యక్రమం.




**తాడేపల్లిగూడెం,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:**.విద్యార్థుల లో ప్రతిభను సృజనత్మకమైన కళలను వెలికి తీయడం ప్రోత్సహించడమే 316 జి జిల్లా లయన్స్ లక్ష్యం అని డైమండ్స్ లయన్స్ క్లబ్ అడ్మిస్ట్రేటర్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అన్నారు.
కడియద్ద జిల్లా పరిషత్ స్కూల్ లో లయన్ కొత్త సుభద్ర ఆధ్వర్యంలో
విద్యార్థిని విద్యార్థుల్లో పఠనాశక్తి పెంచడానికి 316జి జిల్లా గవర్నర్ ఎన్ వి వి యస్ పాపా రావు నాయుడు టీం అందించిన పుస్తకాలు ను లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు చేతులు మీదుగా లైబ్రరీయన్ సుధాలక్ష్మి కి అందించారు పుస్తకాల ద్వారా సంస్కృతి సంప్రదాయాలు భారతదేశ చరిత్ర. నీతి కథలు జంతువులు పక్షులు. పర్యావరణ%శీ%పై అవగాహనకు అలానే ఈ కథల వ్రాతపోటీలను నిర్వహించుటకు ఏర్పాటు చేశారు. స్కూల్ ప్రధాన ఉపాధ్యాయరాలు పరిమి సుబ్బలక్ష్మి నప్రారంభించారు. లైబ్రరీయన్ సుధా లక్ష్మి పిడి కొత్తసుభద్రలు పర్యవేక్షించారు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డి. రామవరంలో మనమిత్ర కార్యక్రమం...




**అడ్డతీగల,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:** :రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతీ శుక్రవారం వాట్సప్ గవర్నెన్స్, మన మిత్ర కార్యక్రమం ప్రతీ సచివాలయం లో సిబ్బంది తమకు కేటాయించిన క్లస్టర్ నందు మ్యాప్ కాబడిన ఇండ్లను సందర్శించి మన మిత్ర సేవలు గురించి వివరించి, ప్రజలకు అవగాహన కల్పించి వారికి ప్రజల చేతిలో ప్రభుత్వం అని ప్రభుత్వ వాట్సాప్ నంబరు 9552300009 ద్వారా ప్రజలకు కావలసిన సేవలను పొందటానికి వారికి అడ్డతీగల ఎంపీడీవో కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అందులో భాగంగా డి.రామవరం గ్రామ పంచాయతీ సందర్శించి ప్రజలందరికీ అవగాహన కల్పించుటలో సచివాలయం సిబ్బందికి తగిన సూచనలు ఎంపీడీవో జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాయలం సిబ్బంది పాల్గొన్నారు.ద

## సౌరవిద్యుత్తు వాడకం శ్రేయస్కరం

**ఎమ్మెల్యే మద్దిపాటి**



**గోపాలపురం,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:**గృహ అవసరాలకు సోలార్ ప్యానల్ వాడడం ఎంతో శ్రేయస్కరమని స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నల్లజర్ల గ్రామంలో శుక్రవారం విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ ప్యానెల్లను ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. వాటిని గృహాలకు అమర్చుకోవడం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్తు పొందవచ్చు అన్నారు. సోలార్ విద్యుత్తు అన్ని రకాల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సోలార్ ప్యానల్ పెట్టుకునే వారికి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని అలాగే బ్యాంకులు సైతం రుణ సదుపాయం కల్పిస్తున్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ అధికారులు ప్రజలకు సౌర విద్యుత్ గురించి అవగాహన కల్పించి వారిని చైతన్యవంతులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బ్రహ్మ రాజు, గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలాలకు చెందిన విద్యుత్ శాఖ ఏడిఈలు, ఏఈలు, టాటా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విక్షిత్ భారత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

**కాకినాడ, ,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12** లక్ష్మీనారాయణ నగర్‌లోని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు "విక్షిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్ – 2026" రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఎస్. అను భార్గవి, బి. సూర్యప్రకాశ్, డేటా సైన్స్ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఆకుల సాయి పవన్ ఈ రాష్ట్రస్థాయి ఎంపికలో నిలిచారు. రెండు దశలను ఆన్లైన్‌లో నిర్వహించగా, మూడవ దశ రాష్ట్రస్థాయి పోటీలు శనివారం గుంటూరు నాగార్జున విశ్వవిద్యా లయంలో జరగనున్నట్లు తెలిపారు. పది విభాగాల్లో నిర్వహించిన రెండు దశల పోటీలలో మూడు విభాగాల్లో ఆదిత్య విద్యార్థులు ఎంపిక కావడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ,"విద్యార్థులు భావి భారత రథసారథులు. సేవా కార్యక్రమాలు, విద్య, సాంస్కృతిక, సాంకేతిక రంగాలలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ముందుండడం అభినందనీయం. రాష్ట్రస్థాయిలో విజయం సాధించిన విద్యార్థులు జాతీయస్థాయిలో కూడా రాణించాలని ఆశిస్తున్నాం" అన్నారు. ఎంపికైన విద్యార్థులను



ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి,వైస్ ప్రిన్సిపల్ సి.సత్యనారాయణ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు,డి.అశ్వినితో పాటు అధ్యాపకులు అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.



ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

**కిర్లంపూడి,,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12** ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకువచ్చారు. పలువురు మహిళలు, రైతులు, విద్యార్థులు, వృద్ధులు వరుసగా వినతిపత్రాలు అందజేశారు. గ్రామాల్లో కొనసాగుతున్న లో–ఓల్టేజ్ ఇబ్బందులు, పంట సాగులో ఎదురవుతున్న విద్యుత్ అంతరాయాలు, కాలువల మరమ్మత్తులు, రోడ్ల దెబ్బతినడం, పించన్ల సమస్యలు, హౌసింగ్ పనుల్లో నిలకడ లేకపోవడం వంటి అంశాల పై 104 వినతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు విన్న వెంటనే ఒకొక్క ఫిర్యాదుపై స్పష్టమైన నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను పిలిచి ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక సమావేశం నిర్వహించి పరిష్కారాలు చూపాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో పయనించి ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా దర్బార్‌ను ప్రతి నెలా నిర్వహిస్తామని, గ్రామాల్లో తిరిగి మరిన్ని సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానని నెహ్రూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, సొసైటీ చైర్మన్ లు కుర్ల చిన్నబాబు, తోట గాంధీ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు, నియోజక వర్గ అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు, తూము కుమార్, కాళ్ళ వెంకటేష్, ఎంపీడీఓ భావిశెట్టి హరికృష్ణ, తహసీల్దార్, జె. చిరంజీవి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూనె గింజల పంటలను సాగు చేయాలి..

అవగాహన కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు

**సీతానగరం,,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12** మెట్ట ప్రాంతాల్లో సార్వా వరి తరువాత రైతులు నూనె గింజల పంటలను సాగు చేసి అధిక దిగుబడులు సాధించవచ్చు అని తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా, చల్లా వెంకట నరసింహ రావు రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వ వరి పంట తర్వాత నూనె గింజలైన నువ్వులు వేరుశనగ వంటి నూనె గింజల పంటలు వేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని పెట్టుబడి వ్యవసాయం తక్కువని చీడపీడల తాకిడికి తక్కువగా ఉండి పోషక విలువలు ఉన్న నూనె గింజ పంటలను ఉత్పత్తి చేసుకోవచ్చున్నారు. ఒక ఎకరా వరికి కావాల్సిన నీటితో 5 ఎకరాలను నువ్వు పంట సాగు చేయవచ్చని తెలిపారు ప్రధాన శాస్త్రవేత్త. డా, మానుకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ తక్కువ తడులతో ఎరువులతో ఆరోగ్యమైన పంటను తీసుకోవచ్చు అన్నారు తొలి దశలో కలుపు నివారణ సమతుల్యమైన ఎరువులను వాడుతూ కేవలం రెండు మూడు తడుల్లో పంటను తీసుకోవచ్చు అన్నారు కేవలం 70 85 రోజుల్లో రబీ పండగ పండిస్తే ఎకరాకు నికర



ఆదాయం రెండు లక్షలు వరకు లాభదాయకమన్నారు. డా. రామభద్ర రాజు మొక్కజొన్న పంట యాజమాన్య పద్ధతులు వివరించారు వ్యవసాయ శాఖ అధికారి గౌరీ దేవి మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో నువ్వులు వేరుశనగ పంటలు పట్ల రైతుల్లో అవగాహన కల్పించి ప్రోత్సహిస్తున్నామన్నారు. నెమ్మదిగా కొంత విస్తీర్ణం నూనె గింజల సాగు ఈ సంవత్సరం కేటాయిస్తామన్నారు అనంతరం ఇనగంటి వారిపేట గ్రామంలో నూనె గింజల పై అవగాహన కల్పించుటకు రైతులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ విఏఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చౌక దుకాణాలు,గ్యాస్ ఏజెన్సీలు నిబంధనలకు లోబడి నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలి



జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్

**కాకినాడ,,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12** జిల్లాలోని చౌక దుకాణాలు మరియు గ్యాస్ ఏజెన్సీలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిత్యవసర సరుకులు, ఎల్పిజీ గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు నాణ్యతతో, సకాలంలో పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ డీలర్లకు ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జేసీ అపూర్వ భరత్ పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు, చౌక దుకాణాల ప్రతినిధులు, గ్యాస్ డెలివరీ బాయ్స్‌తో సమావేశం నిర్వహించారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీ, నాణ్యత, డెలివరీ విధానం, వినియోగ దారుల ఫిర్యాదులపై సమగ్ర సమీక్ష చేశారు. జేసీ మాట్లాడుతూ,"జిల్లాలో పలు గ్యాస్ ఏజెన్సీలపై అందుతున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకొని, డిస్ట్రిబ్యూటర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు, నిర్ణీత సమయంలోనే గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయాలి. 15 కిలోమీటర్ల పరిధిలో అదనపు ఛార్జీలు వసూలు చేయరాదు" అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదనపు ధరలు వసూలు చేసే డెలివరీ బాయ్స్, ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ల పంపిణీపై లీగల్ మెట్రాలజీ మరియు సంబంధిత శాఖల అధికారులు ముమ్మర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఐవీఆర్ ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో జిల్లాకు దీపం–2 పథకంలో 9వ ర్యాంక్ వచ్చినట్లు జేసీ తెలిపారు. ఈ ర్యాంక్‌ను మెరుగుపర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులు వచ్చిన ఏజెన్సీలకు షోకాస్ నోటీసులు జారీ చేసి, అందిన వివరణ ఆధారంగా తగిన చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. అలాగే చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేసే నిత్యవసర సరుకులు నాణ్యతగా ఉండాలని,సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూడాలని డీలర్లను ఆదేశించారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారి ఆర్.ఎస్. ఎస్.సత్యనారాయణ రాజు, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్, సివిల్ సప్లయిస్ అధికారులు, డిప్యూటీ తహశీల్దార్లు,గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు, చౌక దుకాణాల డీలర్లు, గ్యాస్ డెలివరీ బాయ్స్ పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న త్రాగునీరు- పట్టించుకోని అధికారులు

**వై రామవరం పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:**ప్రజల అవసరాల కోసం ఉపయోగించే త్రాగునీరు వృధాగా పోతున్న సంబంధిత సచివాలయం సిబ్బంది, అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికుల ఆరోపిస్తున్నారు.

మండలంలోని చవిటి దిబ్బల గ్రామంలో అంగన్వాడీ కేంద్రం, లూథరన్ ఎయిడెడ్ పాఠశాల ఎదురుగా పంచాయతీ పైప్ లైన్ లీకు అయ్యి నీరు వృధాగా పోతోందని స్థానికులు అంటున్నారు. అసలే త్రాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతుంటే, ప్రజలకు చేరవలసిన త్రాగునీరు వృధాగా పోతుందని అంటున్నారు. పైప్ లైన్లను సరి చేయాల్సిన అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి పైప్ ల లీకేజీలను సరిచేసి ప్రజల అవసరాలకు నేటిని సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు.



## క్రిస్మస్ వేడుకల పనుల్లో నిమగ్నమైన ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం,,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12:**స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో క్రిస్మస్ వేడుకలు జరగనున్నాయి. నల్లజర్ల గ్రామ శివారులో జాతీయ రహదారి ప్రక్కన జరగనున్న ఈ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను ఎమ్మెల్యే మద్దిపాటి శుక్రవారం పరిశీలించారు. క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యేవారు రావడానికి వీలుగా రహదారులు ఏర్పాటు చేశారు. అలాగే వాహనాలు నిలిపే ప్రదేశం, స్టేజి ఏర్పాటు వంటి వాటిని పరిశీలించి పని సూచనలు చేశారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ క్రిస్మస్ వేడుకలకు నియోజకవర్గంలోని గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలాల నుండి సుమారు 20వేల మంది హాజరయ్యే అవకాశం ఉందన్నారు. అందుకు తగ్గట్టుగానే త్రాగునీరు, భోజనం తదితర ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట గోపాలపురం ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, పలువురు క్రైస్తవ మత బోధకులు ఉన్నారు.

## కోలంక సొసైటీలో డీసీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో బుర్రకథ అవగాహన కార్యక్రమం విజయవంతం



**కాకినాడ ,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12** డీసీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో మిరియాల రమేష్ కళాబృందం నిర్వహించిన లోన్లు, సైబర్ క్రైమ్స్ మరియు బ్యాంకింగ్ సేవలపై బుర్రకథ అవగాహన కార్యక్రమం కోలంక సొసైటీ వద్ద శుక్రవారం విజయవంతంగా జరిగింది. రైతుల సక్రియ పాల్గొనడం ఈ కార్యక్రమానికి విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పిఎసిఎస్ ప్రెసిడెంట్ బొండా వెంకట నరసింహ నాయుడు రైతులకు ధన్యవాదాలు తెలిపి, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గ్రామీణ రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా

ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ, ,పబ్లిక్ వ్యూ: డిసెంబర్ 12** ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా విని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు తెలిపారు. శుక్రవారం జగన్నాథపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజల నుంచి అనేక అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ,"ప్రజల సమస్యలు ఎప్పుడైనా వినడమే కాకుండా, ప్రతీ శుక్రవారం ప్రత్యేకంగా ప్రజల విజ్ఞప్తులు,ఫిర్యాదులు స్వీకరించేలా ప్రజా దర్బార్‌ను నిర్వహిస్తున్నాం. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రతి శుక్రవారం 'గ్రీవెన్స్ డే'గా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని బలోపేతం చేస్తున్నాం" అని తెలిపారు. వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా నమోదు చేసి, సంబంధిత శాఖలకు పంపి, సమస్యలకు త్వరిత పరిష్కారం కల్పించే చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలపై నిరంతరంగా పనిచేయడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జులు, కూటమి శ్రేణులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మీకు స్మార్ట్ రేషన్ కార్డు




పబ్లిక్ వ్యూ డెస్క్: ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ప్రజలకు సులభంగా, పారదర్శకంగా రేషన్ అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అక్రమార్కులకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఆగస్టు నుంచి వీటిని పంపిణీ చేస్తోంది ఏపీ. ఇప్పటికే చాలా వరకు పంపిణీ చేసింది.గ్రామ, వార్డు సచివాలయాల్లో అధికారులకు అప్పగించే బాధ్యతను ఇచ్చింది. అంతేకాదు వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. ఈ నెల 15వ తేదీ వరకు పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది. అయితే చాలా మంది లబ్ధిదారులు ఇంకా వాటిని తీసుకోలేదు. వేలాది కార్డులు పంపిణీ చేయలేదు. 15వ తేదీ తర్వాత వాటిని కమిషనరేట్‌కు పంపనున్నారు.గడువు దగ్గరకు వచ్చినా.. సరే అర్హులైన కొందరు స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకోలేదు. ఇంకా చాలా కార్డులు పంపిణీ కోసం ఎదురుచూస్తున్నాయి. కొందరికి కార్డులు తీసుకోవాలని సమాచారం ఇస్తున్నా స్పందించడం లేదని అధికారులు చెబుతున్నారు. సచివాలయ సిబ్బంది, డీలర్లు వారికి ఇచ్చేందుకు ప్రయత్నాలు చేసిన కొన్ని ప్రాంతాల్లో కుదరడం లేదు.అయితే ప్రస్తుతం అందుబాటులో లేకుండా ఉన్నవారు స్మార్ట్ రేషన్ కార్డు తీసుకోకపోవడంపై ఆందోళనలో ఉన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ గడువు ఈ నెల 15వ తేదీతో ముగుస్తుంది. ఒకవేళ కార్డులు తీసుకోకుంటే రద్దు చేస్తారని చాలా మంది అపోహలో ఉన్నారు. కానీ ప్రభుత్వం ఆ విధంగా చేయదు.సచివాలయాల్లో చిరునామాతోపాటుగా స్మార్ట్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రూ.200 రుసుము చెల్లించాలి. తర్వాత కమిషనరేట్ నుంచి చిరునామాకు రేషన్ కార్డు పంపిస్తారు. ఈ పోస్ యంత్రంలో స్మార్ట్ రేషన్ కార్డులను స్వైప్ చేయగానే.. లబ్ధిదారుల వివరాలు కనెక్ట్ అవుతాయి. బయోమెట్రిక్, ఫింగర్ ప్రింట్, ఐరిస్ స్కాన్ ద్వారా కూడా స్కాన్ చేసి సరకులు అందిస్తారు.

# ట్రాఫిక్ సమస్యలకు చెక్

పబ్లిక్ వ్యూ డెస్క్: తిరుపతి అభివృద్ధికి తగ్గట్టుగానే ట్రాఫిక్ కూడా భారీగా పెరుగుతోంది. స్థానికంగా విస్తరిస్తున్న నగరం, వివిధ ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి వస్తున్న భక్తుల వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఇబ్బంది పెడుతోంది. అందుకే ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఔటర్ రింగ్‌రోడ్ నిర్మాణానికి సిద్ధమవుతోంది తుడా. దీనికి సంబంధించిన ప్రక్రియను కూడా ప్రారంభించింది. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ దివాకర్ రెడ్డి అధికారులతో కలిసి తిరుపతిలో పర్యటించారు. ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదించిన ప్రాంతాల్లో తిరిగి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. తిరుపతి గ్రామీణ, చంద్రగిరి,రామచంద్రాపురం, రేణిగుంట, వడమాలపేట మండలాల్లో ప్రాంతాలను ఆయన చెక్ చేశారు. దాదాపు 90 కిలోమీటర్ల మేర ఈ ఔటర్ రింగ్ రోడ్డును ప్రారంభించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ ప్రాంతాల్లో సర్వే కూడా ప్రారంభించారు. 2014లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే వైకుంఠ మాల పేరుతో ఈ ఔటర్ రింగ్‌రోడ్డును ప్రతిపాదించారు. అప్పట్లో ఇది ప్రతిపాదన దశలోనే ఆగిపోయింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ దీనిని పక్కన పెట్టేసింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తిరుపతిపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. నగరం రూపు రేఖలు మార్చేయాలని చూస్తోంది. అందుకే రోడ్ల అభివృద్ధితోపాటు ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంది. ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న తిరుపతికి భక్తులతోపాటు పర్యాటకులు భారీగా తరలి వస్తుంటారు. వచ్చిన వాళ్లకు ఇబ్బంది లేకుండా ఉండేలా ట్రాఫిక్‌లో సమయం వృథా కాకుండా ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదన మళ్లీ తెరపైకి తెచ్చింది. ఇది పూర్తి అయితే తిరుపతికి కొత్త కళ వస్తుందని అంటున్నారు. వీలైనంత త్వరగా సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు సిద్ధం చేస్తారు. టెండర్లు పిలవనున్నారు.

## ఒకే చోట రెండు వైన్ షాపులు

# స్థానికుల మండిపాటు

పబ్లిక్ వ్యూ డెస్క్:ఒకే చోట రెండు మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి తమ రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మహిళలు ధర్నా చేపట్టారు. మద్యం దుకాణాల ముందు నిలబడి ఎక్సైజ్ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బేగంపేట్ లో శ్యామ్ లాల్ బిల్డింగ్ సమీపంలో ఏర్పాటు చేసిన దుకాణాలకు వ్యతిరేకంగా శ్యామ్ లాల్ బిల్డింగ్ వెల్ఫేర్ అసోసియేషన్, విజయ్ గణపతి టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో మహిళలు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ 7కాలనీలకు వెళ్లేందుకు ఉన్న ప్రధాన రహదారి ఇది అని ఈ రహదారి ప్రారంభంలోనే ఇరు వైపులా రెండు మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి స్వాగతం పలుకుతున్నట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి కనీసం పార్కింగ్ స్థలం కూడా లేదని ఐనా అనుమతులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మద్యం దుకాణానికి అనుమతి ఇచ్చిన అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. బస్ స్టాప్ కు వెళ్లాలన్నా, బస్ స్టాప్ నుండి ఇళ్లకు వెళ్లాలన్న మహిళలు, పిల్లలు, పెద్దలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం కోసం శాంతి యుతంగా ఈ కార్యక్రమం చేయడం జరిగిందని, అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని మద్యం దుకాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుండా మరింత ఉధృతంగా ఉద్యమాన్ని చెప్పాట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పోలీసుల అదుపులో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాధురి

# బర్త్డే పార్టీలో మద్యం బాటిళ్లు స్వాధీనం

పబ్లిక్ వ్యూ డెస్క్: ఏపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ భార్య మాధురి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి ఫామ్ హౌస్ లో వైసిపి నాయకులతో పార్టీ నిర్వహించారు. అనుమతి లేకుండా మద్యం సేవించి బర్త్ డే పార్టీ నిర్వహించుకున్నారు.ఈ బర్త్ డే పార్టీలో మద్యం బాటిళ్లు హుక్కా వంటి ఇతరత్రా ఇతర ధర సంబంధించిన మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని సమాచారం. పోలీసులు, ఎస్ఓటీ బృందాలు సంయుక్తంగా పార్టీ జరుపుకొంటున్న ఫామ్ హౌస్ పై దాడులు నిర్వహించి.. పార్టీని భగ్నం చేశారు. వారి నుంచి భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు.

# అల్లూరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## - 15 మంది మృతి...!

పబ్లిక్ వ్యూ డెస్క్: అల్లూరి సీతారామరాజు జిల్లాలో తెల్లవారుజామున విషాదం చోటుచేసుకుంది. చిత్తూరుకు చెందిన ఓ ప్రైవేటు బస్సు ఘాట్ రోడ్డులో అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ భయంకర ప్రమాదంలో సుమారు 15 మంది మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం.చింతూరు నుంచి మారేడుమిల్లి దిశగా ప్రయాణిస్తున్న బస్సు, ఘాట్‌రోడ్డులో వంకర తిరుగులో నియంత్రణ కోల్పోయి లోయకు దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో పూర్తిగా ప్రయాణికులే ఉండటం వల్ల మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.సంఘటనాస్థలిలో రోదనలు, అల్లకల్లోలం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు కలిసి రక్షణ చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడినవారిని సమీప ఆసుపత్రులకు తరలిస్తున్నారు.భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళ్లే మార్గంలో ఈ ప్రమాదం జరిగింది.

# మళ్లీ మొదటికొచ్చిన వివేకా కేసు

పబ్లిక్ వ్యూ డెస్క్:
వైఎస్ వివేకా హత్య కేసు క్లైమాక్స్‌లో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఒక అడుగు ముందుకు..రెండు అడుగులు వెనక్కు..ఆల్ మోస్ట్ దర్యాప్తు కంప్లీట్..అయినా ఇంకా ఎక్కడో డౌట్ అన్నట్లుగా కొనసాగుతోన్న వివేకా హత్య కేసు వివాదం ఎంతకు కొలిక్కి రావడం లేదు. వివేకా కూతురు సునీత న్యాయపోరాటం చేస్తూనే ఉన్నారు. లేటెస్ట్‌గా ఆమె లేవనెత్తిన పలు అంశాలపై దర్యాప్తునకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే వివేకా హత్య కేసులో నిందితుల ఫోన్ కన్వర్జేషన్ కీలక ఆధారంగా మారింది.ఇప్పటికే వివేకా హత్య కేసు తొలి దర్యాప్తు అధికారి సీఐ శంకరయ్యను ఏపీ సర్కార్ డిస్మిస్ చేసింది. వివేకా హత్య జరిగినప్పుడు పులివెందుల సీఐగా ఉన్న శంకరయ్య.. సాక్ష్యాధారాలు చెరిపివేస్తున్నా చూస్తూ ఊరుకున్నారన్న ఆరోపణలను ఫేస్ చేస్తున్నారు. అయితే ఈ ఎపిసోడ్ ఇలా ఉండగానే లేటెస్ట్‌గా సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాలు ఆసక్తికరంగా మారాయి.వివేకా హత్య కేసులో ఇన్ డీటేయిల్డ్ దర్యాప్తు జరగలేదని, పలు అంశాలపై దర్యాప్తు అసంపూర్తిగా ఉందని నిందితులు చెప్తున్న విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని సీబీఐ కోర్టును కోరారు సునీతారెడ్డి. వివేకా హత్య కేసులో మిగతా దర్యాప్తు కంటిన్యూ చేయాలంటూ సునీత వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సీబీఐ కోర్టు..కీలక ఆదేశాలు ఇచ్చింది.వివేకా హత్య కేసులో కొన్ని అంశాలపై రీఇన్వెస్టిగేషన్‌కు సీబీఐ కోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు డైరెక్షన్‌లో కేసును మళ్లీ విచారించాలని వివేకా కూతురు సునీత సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు..కొన్ని అంశాలపై మాత్రం ఇన్వెస్టిగేషన్‌కు అనుమతులు ఇచ్చింది. %ూా%2 సునీల్ యాదవ్ బ్రదర్ కిరణ్, వైఎస్ భాస్కర్ రెడ్డి సోదరుడి కుమారుడు అర్జున్ రెడ్డి ఫోన్ సంభాషణపై దర్యాప్తు చేయాలని కోర్టు ఆదేశించింది. నెల రోజుల్లోపు దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించింది.సీబీఐ కోర్టు ఉత్తర్వులు ప్రకారం వివేకా హత్య కేసులో మళ్లీ పాక్షిక దర్యాప్తు జరగనుంది. ఆ ఇద్దరి ఫోన్ కన్వర్జేషన్‌పై దర్యాప్తునకు సీబీఐ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఈ కేసులో సునీత వ్యక్తం చేసిన అన్ని సందేశాలపై కోర్టు విచారణకు



అనుమతించలేదు. అంతేకాకుండా పాక్షిక దర్యాప్తును నెలరోజుల్లో పూర్తి చేయాలని కూడా కోర్టు చెప్పడం ఉత్కంఠ రేపుతోంది.అయితే సునీత వ్యక్తం చేస్తున్న డౌట్స్‌పై కోర్టు విచారణకు ఆదేశించకపోవడం..నిందితులకు కాస్త రిలీఫేనన్న చర్చ జరుగుతోంది. హత్య జరిగిన రోజు కడప ఎంపీ అవినాశ్ రెడ్డి ఫోన్ నుంచి వైసీపీ పెద్దలకు ముందే సమాచారం ఇచ్చి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు సునీత. ఈ విషయంపై దర్యాప్తు జరపలేదని సునీత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రిటైర్డ్ ఐఏఎస్ అజేయ్ కల్లం తన వాంగ్మూలంలో ఉదయం 5 గంటలకు హైదరాబాద్ లోటస్ పాండ్‌లో తాము జగన్‌తో సమావేశంలో ఉండగా, భారతి నుంచి జగన్‌కు పిలుపు వచ్చిందని, ఆ తర్వాత జగన్ తమతో వివేకా మరణంపై చెప్పారని అజేయ్ కల్లాం వాంగ్మూలమిచ్చారని గుర్తు చేశారు సునీత.అయితే భారతికి ఎలా సమాచారం వచ్చింది.? ఎవరి నుంచి వచ్చిందన్న అంశంపై సీబీఐ దర్యాప్తు చేయలేదని, ఆ అంశాలపై దర్యాప్తు చేయాలని సునీత కోరారు. కేసు విచారణను సీబీఐ సగంలోనే వదిలేసిందని, నిందితులు పొంతన లేని వాంగ్మూలాలు ఇవ్వడంపైనా సీబీఐ దృష్టిపెట్టలేదని సునీత అభ్యంతరం వ్యక్తం చేశారు.అయితే కోర్టు మాత్రం సునీత లేవనెత్తిన అన్ని అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా, కేవలం అర్జున్ రెడ్డి, కిరణ్ యాదవ్ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలపైనే దర్యాప్తునుకు ఆదేశించింది. హత్య జరిగిన రోజు తెల్లవారుజామున 1.42 గంటల సమయంలో కిరణ్ యాదవ్ నుంచి అర్జున్ రెడ్డికి..వివేకా సర్ చనిపోయాడనే మెసేజ్ వెళ్లిందని సీబీఐ గుర్తించింది. కానీ, ఆ మెసేజ్‌పై దర్యాప్తు చేయలేదని సునీత కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పుడు కోర్టు తీర్పుతో ఈ విషయంపైనే దర్యాప్తు కొనసాగనుంది.

# లిక్కర్ కేసు... జయచంద్రారెడ్డి అరెస్ట్

పబ్లిక్ వ్యూ డెస్క్:
ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో ఎట్టకేలకు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ భారీ కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలుగుదేశం పార్టీ బహిష్కృత నేత దాసరపల్లి జయచంద్రారెడ్డిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొంతకాలంగా పరారీలో ఉన్న ఆయన్ను బెంగళూరులో అదుపులోకి తీసుకుని, విచారణ నిమిత్తం రాష్ట్రానికి తరలిస్తున్నారు. ఈ అరెస్టుతో కేసు విచారణ తుది దశకు చేరుకుందని భావిస్తున్నారు.ములకలచెరువు కేంద్రంగా సాగిన ఈ నకిలీ మద్యం దందా కేవలం ఒక చిన్న తరహా నేరం కాదు. ఇది ఒక వ్యవస్థీకృత నేరంగా ఎక్సైజ్ శాఖ గుర్తించింది. ప్రముఖ బ్రాండ్ల పేరుతో నకిలీ మద్యాన్ని తయారు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే భారీ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించారు. ఈ దందా వెనుక ప్రధాన సూత్రధారిగా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావుకు, జయచంద్రారెడ్డికి మధ్య ఉన్న చీకటి ఒప్పందాలే ఈ సామ్రాజ్యం విస్తరించడానికి కారణమని దర్యాప్తులో తేలింది.పోలీసుల రిమాండ్ రిపోర్ట్, ప్రాథమిక విచారణ ప్రకారం జయచంద్రారెడ్డి పాత్ర ఈ కేసులో చాలా కీలకం. నకిలీ మద్యం తయారీకి అవసరమైన భారీ పెట్టుబడిని, మౌలిక వసతులను సమకూర్చడంలో జయచంద్రారెడ్డి ప్రధాన పాత్ర పోషించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తనకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించి, అధికారుల కళ్లు గప్పి ఈ దందాను నిరాటంకంగా సాగించడంలో అద్దేపల్లి జనార్దన్ రావుకు అండదండలు అందించారని పోలీసులు పేర్కొన్నారు. కేవలం పెట్టుబడికే పరిమితం కాకుండా, మద్యం తయారీ, రవాణా వ్యవహారాలన్నీ జయచంద్రారెడ్డి కనుసన్నల్లోనే సాగినట్లు రిమాండ్ రిపోర్టు స్పష్టం చేస్తోంది.జయచంద్రారెడ్డి అరెస్ట్ రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చిన వెంటనే తెలుగుదేశం పార్టీ ఆయన్ను పార్టీ నుంచి బహిష్కరించింది. తద్వారా అవినీతి, అక్రమాల విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని పార్టీ అధిష్టానం స్పష్టమైన సంకేతాలిచ్చింది. వాస్తవానికి ఎన్నికల ముందే జయచంద్రా రెడ్డి వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. టీడీపీ తరపున తంబళ్లపల్లె నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గంజాయి, నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతోంది. సొంత పార్టీకి చెందిన వారైనప్పటికీ, తప్పు చేస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పడానికి ఈ అరెస్ట్ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఈ కేసులో ఇప్పటివరకు 31 మందిని అరెస్ట్ చేయగా, జయచంద్రారెడ్డి అరెస్టుతో ఆ సంఖ్య 32కి చేరింది. ఆయన్ను మదనపల్లె ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి లోతుగా విచారించనున్నారు.ములకలచెరువు ఘటన కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా, రాష్ట్రంలోని ఎక్సైజ్ వ్యవస్థలోని లోసుగులను, రాజకీయ నాయకుల అండతో చెలరేగిపోయే మాఫియా తీరును బయటపెట్టింది. జయచంద్రారెడ్డి అరెస్ట్ ఈ కేసులో న్యాయం జరగడానికి, భవిష్యత్తులో ఇటువంటి ప్రాణాంతక దందాలు పుట్టకుండా అడ్డుకట్ట వేయడానికి ఒక కీలక ముందడుగు. ఇప్పుడు అందరి దృష్టి మదనపల్లెలో జరగబోయే విచారణపైనే ఉంది.

# చంద్రబాబు తర్వాతే లోకేష్, పవన్

పబ్లిక్ వ్యూ డెస్క్:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపాలనలో ప్రతి నిర్ణయం గణాంకాలకు ఆధారపడిందనే విషయం అధికార యంత్రాంగం మాత్రమే కాదు, ప్రజలకూ తెలిసిందే. మాటలు కాకుండా వాస్తవాలు, డేటా ఆధారిత వివరాలు ప్రజల ముందు ఉంచడం ఆయన ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పద్ధతి. ఇదే విధానంతో ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో కూడా సీఎం చంద్రబాబు వివిధ శాఖల ఫైల్ క్లియరెన్స్ వివరాలను బహిర్గతం చేశారు. ఎవరు ఎంత వేగంగా ప్రజాసంబంధ ఫైళ్లను పూర్తి చేశారో అంకెలతో వివరించడంతో అధికారులు, మంత్రులు అందరూ మరింత అప్రమత్తమయ్యారు.మంత్రుల పనితీరును పరిశీలిస్తూ విడుదల చేసిన ఈ సమాచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరో స్థానంలో ఉండడం ప్రత్యేకంగా కనిపించింది. ఆయన తరువాత స్థానాల్లో నారా లోకేష్ తొమ్మిదవ స్థానంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పదకొండవ స్థానంలో ఉన్నారు. అయితే ఈ ముగ్గురికంటే ముందుగా ఐదుగురు మంత్రులు ఫైళ్ల పరిశీలనలో వేగం ప్రదర్శించడం గమనించదగిన విషయం. మొదటి స్థానాన్ని డోలా బాల వీరాంజనేయ స్వామి దక్కించుకున్నారు. ప్రజల నుండి వచ్చిన ఫైళ్లను ఆయన సగటుగా రెండు



రోజులు 41 నిమిషాల్లో పరిష్కరించడం ఈ ర్యాంక్‌కు ప్రధాన కారణం. మొత్తం 651 ఫైళ్లను క్లియర్ చేసి ముందంజలో నిలిచారు.ఆ తరువాత స్థానాల్లో నిమ్మల రామానాయుడు, ఎన్.ఎస్.డి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, పొంగూరు నారాయణ ఉన్నారు. అదే సమయంలో ఫైల్ క్లియరెన్స్ లో ఆలస్యంగా ఉన్న చివరి ఐదు స్థానాలను కొలుసు పార్థసారథి నాదెండ్ల మనోహర్ , పయ్యావుల కేశవ్ , కొల్లు రవీంద్ర, మడింపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆక్రమించారు .సమీక్షలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సేవలను పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా అందించేలా వ్యవస్థ సిద్ధం అవుతుందని చెప్పారు. కొంతమంది శాఖలు ఇప్పటికీ భౌతిక విధానంలో సేవలు అందిస్తున్నాయని, వెంటనే డిజిటల్ పద్ధతులకు మారాలని సూచించారు. ప్రజలకు అవసరమైన ఏ సేవకైనా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా “మనమిత్రా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి తెస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఈ సేవల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలనీ కూడా ఆదేశించారు.డేటాను ఆధారంగా చేసుకుని పాలన సాగిస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం, వేగవంతమైన ఫైల్ క్లియరెన్స్‌తో పారదర్శకతకు మరొక మెట్టు వేసినట్లు అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



మిరుమిట్లు గొలిపే దివా దిశా పటానీ స్పాట్‌లైట్‌ని దొంగిలించింది

# దీపికా పదుకొణే సౌత్ వైపు రానే రాదా?



బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొణే %-%కల్కి 2898%-% తో టాలీవుడ్ లో లాంచ్ అవ్వడం..అటుపై దర్శక, నిర్మాతలతో తలెత్తిన పని గంటలు..పారితోషికం వివాదం కారణంగా పార్ట్ 2 నుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి దీపకను తొలగించినట్లు నిర్మాణ సంస్థ అధికారింగా ప్రకటించింది. దీంతో ప్రాజెక్ట్ నుంచి ఆమె వెళ్లలేదు తామే తీసేసాం అన్నది అక్కడ హైలైట్ అయింది. మీలాంటి వాళ్లతో మాకు వర్కౌట్ అవ్వదు. ఇండస్ట్రీలో నువ్వు నేర్చుకోవాల్సింది..తెలుసుకోవాల్సింది ఇంకా చాలానే ఉందంటూ చిన్న పాటి క్లాస్ పీకిందా సంస్థ.

**యంగ్ హీరో చిత్రంతోనే చర్చ:**

ప్రతిగా దీపికా పదుకొణే కూడా తాను ఇవ్వాలనుకున్న వివరణ ఇచ్చేసింది. ఇదంతా గతం. మరి అమ్మడు మళ్లీ సౌత్ లో లాంచ్ అవుతుందా? ప్రత్యేకించి టాలీవుడ్ లో రీలాంచ్ అవుతుందా? అన్నదే ఆసక్తికరం. ప్రస్తుతం బాలీవుడ్ లో అమ్మడు కమిట్ అవుతోన్న సినిమాలు చూస్తుంటే? టాలీవుడ్ పై అక్కసుతోనే అక్కడ యంగ్ హీరోలకు ఒకే చెబుతుందా? అన్న చర్చ ఫిలిం సర్కిల్స్ లో జరుగుతోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లాంటి నటుడితో సినిమా వదిలేసి అక్కడ యంగ్ హీరోతో ఓ సినిమాకు కమిట్ అయింది.

**బన్నీతో ముందే కమిట్ మెంట్:**

ఇప్పటికిప్పుడు ఆ సినిమాకు కమిట్ అవ్వడానికి కారణం ఆ హీరోని తక్కువ చేయడమే కారణమా? అన్న సందేహాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఇక్కడే బన్నీ 22వ చిత్రంలో నటిస్తోంది కదా? అన్న సందేహం రావడం సహజమే. అయితే %-%కల్కి 2%-% తో ఎగ్జిట్ అవ్వడానికి ముందే బన్నీ ప్రాజెక్ట్ లో భాగమైంది. అప్పటికే కొన్ని నెలలుగా ఆ చిత్ర దర్శక, నిర్మాతలతో చర్చలు జరుగుతున్నాయి. అడ్వాన్స్ కూడా తీసుకుంది. అగ్రిమెంట్ మీద సంతకాలు కూడా పెట్టింది.

**కన్నడ ఛాన్సులు ఎందుకు వదులకుంటుంది?**

ఇలాంటి తరుణంలో ఆ సినిమా నుంచి తప్పుకుంటే? చిక్కులు తప్పవు. ఈ కారణంగా ఆ ప్రాజెక్ట్ లో భాగమైంది? అన్నది ఓ వెర్షన్ గా వినిపిస్తోంది. తెలుగు లో ఇదే దీపిక చివరి సినిమా అవుతుందని భావిస్తున్నారు. %-%కల్కి 2%-% విషయంలో జరిగిన అవమానం నేపథ్యంలో సౌత్ లో ఆమె సినిమాలు చేసే అవకాశాలు పెద్దగా ఉండక పోవచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. సౌత్ పై అంత ఆసక్తి ఉంటే సొంత పరిశ్రమ కన్నడలో అవకాశాలు ఎందుకు వదులుకుంటుంది? అన్న డౌట్ కూడా రెయిజ్ అవుతోంది. మరి ఈ ప్రచారాలపై దీపిక ఎలా స్పందిస్తుందో చూడా లి. ప్రస్తుతం దీపికా పదుకొణే తన ఆస్థాన హీరో షారుక్ ఖాన్ తో కలిసి %-%కింగ్%-% లో నటిస్తోన్న సంగతి తెలిసిందే.

## విజయ్ హజారే ట్రోఫీ ఢిల్లీ స్క్వాడ్‌లో కోహ్లీ, పంత్.. విరాట్ ఎన్ని మ్యాచ్‌లు ఆడతాడంటే..?





పబ్లిక్ వ్యూ డెస్క్: టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ దేశవాళీ డొమెస్టిక్ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ ఆడేందుకు సిద్ధమయ్యారు. విశేషం ఏంటంటే పంత్, కోహ్లీ ఒకే జట్టులో కనిపించనున్నారు. డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కానున్న విజయ్ హజారే ట్రోఫీలో విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ ఢిల్లీ తరపున ఆడతారని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ గురువారం (డిసెంబర్ 11) కన్ఫర్మ్ చేసింది. ఢిల్లీ ప్రాబబుల్స్ లో వీరిద్దరినీ ఎంపిక చేసి ఫ్యాన్స్ కు ఫుల్ కిక్ ఇచ్చింది. 15 ఏళ్ళ తర్వాత కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీ ఆడడం ఇదే తొలిసారి అవుతుంది. మరోవైపు 2019 తర్వాత పంత్ ఈ టోర్నీలో కనిపించనున్నాడు. "రాబోయే విజయ్ హజారే ట్రోఫీ (దేశీయ సీజన్ 2025%-%26) కోసం ఢిల్లీ సీనియర్ మెన్స్ జట్టుకు ఎంపికైన ఆటగాళ్ల జాబితాను సెలెక్టర్లు ఖరారు చేశారు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ జట్టుకు ఎంపికైన ఆటగాళ్లు కూడా ఈ జాబితాలో ఉన్నారు. విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ విజయ్ హజారే ట్రోఫీ కోసం జట్టులో చేరనున్నారు". అని ఢిల్లీ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధికారికంగా ప్రకటించింది. కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో రెండు మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉన్నట్టు సమాచారం. పంత్ మాత్రం టోర్నీ మొత్తానికి అందుబాటులో ఉండనున్నాడు. జనవరిలో న్యూజిలాండ్ తో టీమిండియా మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ ఏడాది వన్డేల్లో కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. 13 మ్యాచ్‌ల్లో 651 పరుగులు చేశాడు. కోహ్లీ ఖాతాలో మూడు సెంచరీలు, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

కోహ్లీ చివరిసారిగా 2010 ఫిబ్రవరిలో సర్వీసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ తరుపున ఆడాడు. టెస్ట్, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన భారత దిగ్గజ క్రికెటర్ కోహ్లీ కేవలం వన్డేలు మాత్రమే ఆడుతోన్న విషయం తెలిసిందే. ఫిట్ నెస్, మ్యాచ్ ప్రాక్టీస్ కోసం దేశవాళీ క్రికెట్ ఆడాలని కోహ్లీని బీసీసీఐ కోరింది. బీసీసీఐ సూచన మేరకు రోహిత్ శర్మ ఇప్పటికే ముంబై తరుఫున విజయ్ హజారే ట్రోఫీ ఆడేందుకు సిద్ధమయ్యాడు. విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లీ బరిలోకి దిగుతుండటంతో ఢిల్లీ మ్యాచులకు భారీగా క్రేజ్ ఏర్పడనుంది.

## సూర్యవంశీ సునామీ ఇన్నింగ్స్.. అండర్-19 ఆసియా కప్‌లో టీమిండియా హైయెస్ట్ స్కోర్



పబ్లిక్ వ్యూ డెస్క్: అండర్-19 ఆసియా కప్ తొలి మ్యాచ్ లోనే టీమిండియా చెలరేగి ఆడుతోంది. టోర్నీ ప్రారంభ మ్యాచ్ లోనే ఏకంగా వరల్డ్ రికార్డ్ నెలకొల్పింది. శుక్రవారం (డిసెంబర్ 12) దుబాయ్ వేదికగా యూఏఈపై మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడింది. వైభవ్ సూర్యవంశీ 95 బంతుల్లో 14 సిక్సులు, 9 ఫోర్లతో 171 పరుగులు చేసి తుఫాన్ ఇన్నింగ్స్ ఆడడంతో భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 433 పరుగులు చేసింది. సూర్యవంశీ 171 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఆరోన్ జార్జ్, విహాన్ మల్హోత్రా హాఫ్ సెంచరీలతో జట్టు భారీ స్కోర్ చేయడంలో తమ వంతు పాత్ర పోషించారు. అండర్-19 ఆసియా కప్ లో టీమిండియా 433 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన జట్టుగా చరిత్ర సృష్టించింది. ఈ మ్యాచ్ ముందు వరకు ఈ రికార్డ్ బంగ్లాదేశ్ ఖాతాలో ఉంది. 2012లో బంగ్లాదేశ్ అండర్-19 జట్టు ఖాతర్ పై 7 వికెట్ల నష్టానికి 363 పరుగు చేసింది. 13 ఏళ్ళ తర్వాత ఈ రికార్డును టీమిండియా బద్దలు కొట్టింది. ఓవరాల్ గా చూసుకుంటే అండర్-19 వరల్డ్ కప్ లో ఆస్ట్రేలియా 480 పరుగులతో టాప్ లో ఉంది. 2002 లో కెన్యాపై ఆస్ట్రేలియా ఈ ఘనత సాధించింది. 14 ఏళ్ల చిచ్చర పిడుగు.. వైభవ్ సూర్యవంశీ యూఏఈ బౌలర్లపై తాండవం ఆడాడు. 56 బంతుల్లో 9 సిక్సులు, 5 ఫోర్లతో సెంచరీ చేసి.. విధ్వంసకర బ్యాటింగ్?తో విరుచుకుపడ్డాడు. సెంచరీ చేశాక మరింత దూకుడుగా ఆడాడు. ఓవరాల్ గా 95 బంతుల్లో 14 సిక్సులు, 9 ఫోర్లతో 171 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ డబుల్ సెంచరీకి 29 పరుగుల దూరంలో ఔటయ్యాడు. సూర్యవంశీ ఔట్ కావడంతో యూఏఈ బౌలర్లు హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా ఆరంభంలోనే ఆయుష్ మాత్రే (4) వికెట్ కోల్పోయింది. ఈ దశలో ఆరోన్ జార్జ్ తో కలిసి సూర్య 212 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. సూర్య 171 పరుగుల మారథాన్ ఇన్నింగ్స్ తర్వాత ఔటైనా.. విహాన్ మల్హోత్రా (69), వేదాంత్ త్రివేది (38), అభిజ్ఞాన్ కుండు (32), కనిష్క్ చౌహాన్ (28) దూకుడుగా ఆడి జట్టుకు భారీ స్కోర్ అందించారు.

## మినీ ఆక్షన్ ముందు మెరుపు సెంచరీ.. రూ.30 లక్షల టీమిండియా ప్లేయర్‌కు ఫుల్ డిమాండ్



పబ్లిక్ వ్యూ డెస్క్: ప్రస్తుతం భారత దేశవాళీ క్రికెట్ లో టీ20 టోర్నీ ముస్తాక్ అలీ ట్రోఫీ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఐపీఎల్ వేలానికి మరో నాలుగు రోజులు సమయం ఉన్న నేపథ్యంలో యువ క్రికెటర్లు సత్తా నిరూపించుకోవడానికి ఇదొక చక్కని అవకాశం. ఈ మెగా లీగ్ మినీ ఆక్షన్ మంగళవారం (డిసెంబర్ 16) అబుదాబిలోని ఎతిహాద్ అరీనాలో జరగనుంది. ఈ వేలానికి ముందు పంజాబ్ వికెట్ కీపర్ సలీల్ అరోరా విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. శుక్రవారం (డిసెంబర్ 12) పూణేలోని డివై పాటిల్ అకాడమీలో జార?ండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 39 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. సెంచరీ తర్వాత ఈ యువ క్రికెటర్ విధ్వంసం ఆగలేదు. ఆ తర్వాత తాను ఎదుర్కొన్న 6 బంతుల్లో 25 పరుగులు చేశాడు. ఓవరాల్ గా 45 బంతుల్లోనే 125 పరుగులు చేసి ఐపీఎల్ వేలానికి ముందు అందరి దృష్టి తనవైపుకు తిప్పుకున్నాడు. అరోరా ఇన్నింగ్స్ లో 9 ఫోర్లతో పాటు ఏకంగా 11 సిక్సర్లు ఉన్నాయి. పంజాబ్ 62 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్నప్పుడు అరోరా బ్యాటింగ్ కు వచ్చాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. 200 కష్టమనుకుంటే జట్టుకు 235 పరుగుల భారీ స్కోర్ అందించాడు. అరోరా వికెట్ కీపర్ కావడంతో ఈ 23 ఏళ్ళ కుర్రాడికి ఐపీఎల్ 2026 వేలంలో కోట్లు కొల్లగొట్టడం ఖాయమనే వార్తలు వినిపిస్తున్నాయి. సలీల్ అరోరా సెంచరీ చేసినా తన జట్టు ఓడిపోయింది. హై స్కోరింగ్ థ్రిల్లర్ లో పంజాబ్ పై జార?ండ్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 235 పరుగులు చేసింది. సలీల్ అరోరా 45 బంతుల్లోనే 125 పరుగులు చేసి తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. లక్ష్య ఛేదనలో జార?ండ్ 18.1 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 237 పరుగులు చేసి గెలిచింది. కుమార్ కుషాగ్ర 42 బంతుల్లోనే 86 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. ఓపెనర్ ఇషాన్ కిషాన్ 23 బంతుల్లో 47 పరుగులు చేసి కీలక ఇన్నింగ్స్ ఆడాడు.

On behalf of Published and owned by CHIRIKI LOKESWARA RAO , Published at D.NO: 12-132, B.C. COLONY, VILLAGE PARAWADA, POST & MANDAL, ANAKAPALLI DIST, ANDHRA, ANDHRAPRADESH -531021. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, FLAT.NO: 504, BHARAT TOWERS, 5TH LANE, DWARAKA NAGAR, DISTRICT VISAKHAPATNAM, ANDHRAPRADESH-530018. Editor: CHIRIKI LOKESWARA RAO, (Responsible for selection of news under the PRB Act ) PRGI No: APTEL/2023/88653